Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 141 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 30-05-2025 పేజీలు :12 వెల :2/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## మావోయిస్టు నేత హిడ్మా అరెస్ట్



మావోయిస్టు అగ్రనేత హిడ్మా పేరుతో ఉన్న మ రో మావోయిస్టు నేత హిడ్మాను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. ఆయ న ఒరి స్సా లోని కోరాపుట్‌లో ఉండగా అరెస్టు చేశారు. అరెస్టయిన హిడ్మా నుంచి ఒక ఎకె-47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో, క త్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో జ రిగిన ఒక ప్రత్యే క ఆపరేషన్‌లో హార్డ్‌కోర్ మావోయిస్ట్ హిడ్మా అలియాస్ మో హన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని జిల్లా ఎస్పీ రోహిత్‌వర్మ వె ల్లడించారు. బైపారీ గుడా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెటగుడా గ్రామం సమీపంలోని దట్టమైన అ డవిలో హిడ్మాను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. పెటగుడా సమీపంలోని అ డవిలో సి పిఐ(మావోయిస్ట్) క్యాడర్ల కదలికల గురించి ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధారంగా, కోరాపుట్ జిల్లా పోలీసులు, జిల్లా స్వచ్ఛంద బలగం (డివి ఎఫ్) సంయుక్తంగా ఒక ప్రత్యేక ఆపరేషన్ ను ప్రారంభించాయి. ఈ ఆ పరేష న్‌లో డివిఎఫ్ బృందం ఒక కొండపై మావో యిస్టుల బృందం క్యాంప్‌లో ఉన్నట్లు

మిగతా 2లో

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



కోలకతా -భారత్‌లో ఉగ్రవాదం వ్యాప్తికి సహకరించే వారికి 'ఆపరేషన్ సిందూర్' తగిన సమాధానం అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం ఏకమైందని పేర్కొన్నారు. సిక్కిం రాష్ట్రంలో పలు అభివృద్ధికారక ప్రాజెక్టులకు నేడు ప్రధాని పశ్చిమ బెంగాల్ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. నమ్చీ జిల్లాలో రూ.750 కోట్లతో నిర్మించనున్న 500 పడకల జిల్లా ఆసుపత్రి, సాంగాచోలింగ్‌లోని ప్యాసెంజర్ రోప్‌వే, గాంగ్‌టాక్ జిల్లాలోని అటల్ అమృత్ ఉద్యానవనంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన సిక్కిం రాష్ట్ర హోదా పొంది 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగిస్తూ,. హిమాలయ రాష్ట్రమైన సిక్కిం దేశానికి గర్వకారణమన్నారు. ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తారని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలే కేంద్రంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ

మిగతా 2లో

# మోదీ చెల్లని రూపాయి



- ట్రంప్ బెదిరింపులకు మోదీ తలొగ్గారన్న రేవంత్ రెడ్డి
- పాక్‌తో యుద్ధం మధ్యలోనే ఎందుకు ఆపారంటూ నిలదీత
- ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదని విమర్శలు
- దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టారంటూ ఆగ్రహం

ట్రంప్ బెదిరించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలిచి మాట్లాడలేదని అడిగారు. యుద్ధ విరమణతో 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. 'పివొకెని లాక్కోమన్నాం.. బలూచిస్థాన్‌ను విడగొట్టమన్నాం'.. కానీ పాక్ నుంచి బలూచిస్థాన్‌ను విడగొట్టే ధైర్యం లేదా అని ప్రశ్నించారు.వేల కోట్ల కాంట్రాక్టులు కావాల్సిన వాళ్లకు ఇచ్చుకున్నారని సిఎం ( అన్నారు. యుద్ధంలో పాకిస్థాన్ ఎన్ని రఫేల్ విమానాలను కూల్చిందో లెక్క చెప్పాలని పేర్కొన్నారు. అసలు రఫేల్ విమానాలు ఎందుకు నేలకూలాయో చెప్పాలన్నారు. సైనికుల ఆత్మస్థైర్యాన్ని బిజెపి ప్రభుత్వం దెబ్బతీసిందని.. సైనికులకు అండగా నిలిచేందుకే జైహింద్ ర్యాలీ అని తెలిపారు. సొంత ఇల్లు కూడా లేని నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. మోదీ (%వీశీఎఱ%) కాలం చెల్లిన రూపాయి.. రద్దయిన వెయ్యి నోటు అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమన్నారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పాక్‌ను రెండు ముక్కలు చేసేవారని.. పివొకెను లాక్కునేవారని అన్నారు. మనమందరం కలిసి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ భారత్‌ను యుద్ధంలో గెలిపించలేరని.. రాహుల్ ప్రధాని అయితేనే పాక్, చైనాను ఓడించగలమని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని తెలిపారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా యుద్ధం ఎందుకు ఆపేశారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారుభారత్‌పై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులను తుదముట్టించే వరకూ సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో ఇవాళ(గురువారం) జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కె జి ఆర్ కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగిందినిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు

మిగతా 2లో

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వీరతిలకం దిద్ది పంపిస్తే.. ఆయన యుద్ధం మధ్యలోనే యుద్ధం ఆపేశారని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తే.. మోదీ యుద్ధం ఆపేశారని ఆయన విమర్శించారు. యుద్ధం సమయంలో పాక్ సైన్యం 36 మందిని చంపితే కేంద్రం ఏం చేసిందని ప్రశ్నించారు. ట్రంప్ బెదిరించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలిచి మాట్లాడలేదని అడిగారు. యుద్ధ విరమణతో 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. 'పివొకెని లాక్కోమన్నాం.. బలూచిస్థాన్‌ను విడగొట్టమన్నాం'.. కానీ పాక్ నుంచి బలూచిస్థాన్‌ను విడగొట్టే ధైర్యం లేదా అని ప్రశ్నించారు.



## ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా?

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్సీ గురుకుల విద్యార్థుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆయన మండిపడ్డారు. విద్యార్థులే టాయిలెట్లు శుభ్రం చేసుకోవాలి.. వాళ్ల వంటలు వాళ్లే చేసుకోవాలన్న అలుగు వర్షిణి వ్యాఖ్యలను కూడా ఆర్ఎస్పీ తీవ్రంగా ఖండించారు.

రేవంత్ రెడ్డి గారు.. మీరే మంత్రిగా ఉన్న సాంఘీక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఒక ఐఏఎస్ అధికారి డా. అలుగు వర్షిణి.. దళిత విద్యార్థులు సంపన్న వర్గాల నుండి రాలేదు కావున హాస్టల్స్‌లో వారి టాయిలెట్స్ వాళ్లే శు భ్రం చేసుకోవాలి, వాళ్ల వంటలు వాళ్ళే చేసుకోవాలి, ఇందులో తప్పేముంది అని బహిరంగంగా హుకుం ఇచ్చారు. దీన్ని ప్రశ్నించిన తల్లిదండ్రులను బయటకు గెంటేయండి అని చెబుతున్నారు. ఈ లాంటి 'మంచి' అలవాట్లు విద్యార్థులకు భవిష్యత్‌లో చాలా బాగా పనికొస్తాయని వారు గట్టిగా సమర్ధించుకుంటున్నారు కూడా. పైగా దీన్ని రాజకీయం కూడా చేయొద్దు అని వారు హెచ్చరిస్తున్నారు. మీ ఆదేశాలు లేకుండా ఏ అధికారి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోరు. తరతరాలుగా మా టాయిలెట్లు మేం కడుక్కుంటూనే ఈ నిచ్చెనమెట్ల సమాజం టాయిలెట్లు కూడా మేమే కడుగుతున్నాం. అయినా ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు

మిగతా 2లో



## దాడి చేయాలని అనుకున్నాం భారత్ ముందుగా అటాక్ చేసింది

ఇస్లామాబాద్ - పాకిస్తాన్ ప్రధాని భారత్ తమపై బ్రహ్మోస్ క్షిపణులతో దాడులు చేసిందని ఒప్పుకున్నారు. మే 9-10 రాత్రి భారత్ రావల్పిండిలోని ఎయిర్‌బేస్‌తో సహా కీలక సైనిక స్థావరాలపై బ్రహ్మోస్ క్షిపణులతో దాడి చేసింది, తాము చర్య తీసుకునే సమయానికి ముందే దాడి జరిగిందని, పాకిస్తాన్ సైన్యం ఈ దాడుల్లో చిక్కుకుందని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. పాక్ మిత్ర దేశమైన అజర్ బైజాన్‌లో ప్రస్తుతం షహజాబ్ షరీఫ్ పర్యటిస్తున్నారు. అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ

మిగతా 2లో

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు: రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు



2



2లో

## కెసిఆర్ ఒక్కడే నాయకుడు

- పార్టీని నడిపే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఘాటు వ్యాఖ్యలు
- తాను అడ్డుగా ఉన్నాననే కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ పార్టీతో 2013 తర్వాత తాను మాట్లాడలేదని కవిత స్పష్టీకరణ
- తాను కూడా కేసీఆర్ లాగే మొండిదాన్నని, ఎవరికీ భయపడనని వ్యాఖ్య

## మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడు



కూతురిపై తండ్రి అత్యాచారం కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కింది కోర్టులో దోషిగా తేలిన అతడికి శిక్ష ఖరారైంది. తనకు విధించిన శిక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడంటూ వ్యాఖ్యానించింది. ' ఒక ఏడేళ్ల చిన్నారికి అతడు ఇలాంటి పరిస్థితి కల్పించాడు. ఎవరూ కూడా తమ కుమార్తెలపై ఇలాంటి దారుణానికి పాల్పడరు. ఆ బాలికకు కన్న తండ్రిపై తప్పుడు సాక్షాలు చెప్పించాల్సిన అవసరం ఏమిటి ? ఆమె ఎంతో బాధను అనుభవించినట్లు అర్థమవుతోంది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడు. అతడికి బెయిల్ ఇవ్వకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. దోషిగా తేలిన అతడికి శిక్ష నుంచి మినహాయింపు

మిగతా 2లో

# మోదీ కాలం చెల్లిన రూపాయి

అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా? అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం చెప్పుకొచ్చారు.మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు.. సైనికుల ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కెసిఆర్ ఒక్కడే నాయకుడు

హైదరాబాద్, : మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా మీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత సూటిగా ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదని మె హితవు పలికారు. హైదరాబాద్ లో నేడు ఆమె మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. ఇదే సందర్భంగా తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌పై పూర్తి విధేయతను ప్రకటించారు.పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే కూడా నాయకులెవరూ స్పందించకపోతే ఎలా?" అని ఆమె ప్రశ్నించారు. పార్టీలో కొందరు కోవర్టులు ఉన్నారని, వారు తనకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు. "నా మీద పడి ఏడిస్తే ఎలా?" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని, దాన్ని అరికట్టమని కోరితే, పెయిడ్ సోషల్ మీడియా ద్వారా తనపైనే విమర్శలు చేయిస్తున్నారని కవిత మండిపడ్డారు. "ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?" అని ఆమె నిలదీశారు.దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ సోదరుడు కేటీఆర్‌ను ఆమె సూటిగా ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా? అని ప్రశ్నించారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీకి బీఆర్ఎస్‌ను అప్పగించే ప్రయత్నం జరుగుతుందని ఆమె అభిప్రాయమన్నారు. తనను కాంగ్రెస్ కోవర్ట్ అన్నారు. మరి బీఆర్ఎస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారనుకోవాలా? అని సందేహం వ్యక్తం చేశారు. తాను జైలులో ఉన్నప్పుడే.. బీజేపీలో బీఆర్ఎస్‌ను కలపొద్దని కేసీఆర్‌ను కోరానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. తొందరపాటు నిర్ణయం వద్దని జైల్లో ఉన్నప్పుడు కేసీఆర్‌కు సూచించానన్నారు. ఆరు నెలలు కాదు.. సంవత్సరాలు అయినా జైల్లో ఉంటానని కేసీఆర్‌కు తాను స్పష్టం చేశానని కవిత ఈ సందర్భంగా వివరించారు.బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తను రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు.

సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మా వాళ్ళు కొందరు.. సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించుకుంటున్నారన్నారు. కేసీఆర్‌ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జైలు వెళ్ళేటప్పుడు పార్టీకి, పదవికి రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ వద్దంటేనే తాను ఈ పదవిలో కొనసాగుతున్నానన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ నోటీసులు ఇస్తే.. పార్టీ ఎందుకు కార్యాచరణ తీసుకులేదని పార్టీలోని అగ్రనేతలను ఆమె సూటిగా ప్రశ్నించారు. పెద్ద నేతలుగా ఊహించుకునే వారు ఎందుకు స్పందించ లేదని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో తాను చేరటానికి ప్రయత్నం చేశాననటం అబద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని ఈ సందర్భంగా కవిత అభివర్ణించారు. తన పార్టీ బీఆర్ఎస్.. తన నాయకుడు కేసీఆర్ అంటూ కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నానన్న ప్రచారాన్ని ఖండించిన ఆమె, తాను చివరిసారిగా కాంగ్రెస్‌తో మాట్లాడింది 2013లోనేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసేందుకు 101 శాతం ప్రయత్నాలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాల్సిన పని చేయకుండా, కేవలం ట్వీట్లకే పరిమితమైతే ఎలా అని కవిత కేటీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పార్టీని నడిపించే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఆమె మండిపడ్డారు. తాను లేఖ ఎందుకు రాశానని అంటున్నారని, గతంలో వంద లేఖలు రాశానని, వాటిని కేసీఆర్ చదివాక ప్రతిసారీ చించివేసేవారని గుర్తు చేసుకున్నారు. ఈసారి తన లేఖ ఎందుకు బయటకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలో ఒక నాయకుడికి నోటీసులు వస్తే లేని హడావుడి, మరో నాయకుడికి ఇస్తే ఎందుకని ఆమె నిలదీశారు. తనపై మద్యం కుంభకోణం విషయంలో ఆరోపణలు వచ్చినప్పుడు రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని చెప్పారని కవిత గుర్తుచేశారు.

తాను పార్టీకి అండగా ఉన్నప్పటికీ కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా కేసీఆర్ లాగే "తిక్కదాన్ని" అని, ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. తన ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. అంతర్గత విషయాలపై తాను రాసిన లేఖను ఎందుకు బయటపెట్టారని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చినప్పుడు బీఆర్ఎస్ ఏం చేసిందని నిలదీశారు. పార్టీ చేయాల్సిన పనుల్లో సగం తానే చేస్తున్నానని, కడుపులో బిడ్డను పెట్టుకుని ఊరూరా తిరిగానని ఆమె అన్నారు.పార్టీ ఫోరంలో మాట్లాడమని అంటున్నారని, ఫోరం లోపల ఏముందని, అందుకే బయట మాట్లాడుతున్నానని కవిత తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని, తాను ముందొకటి వెనుక మరొకటి మాట్లాడనని అన్నారు. వరంగల్ మీటింగ్ విజయవంతమైందని చెప్పుకునే వారిని చూసి జనం నవ్వుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. పార్టీని బలోపేతం చేసే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. "లీకు వీరులను బయటపెట్టమంటే, గ్రీకు వీరుల్లా నాపై విరుచుకుపడుతున్నారు" అని కవిత వ్యాఖ్యానించారు.తాను కేసీఆర్‌ను ఎప్పుడు కలిసేది చెప్పనని, దానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని కవిత తెలిపారు. కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, ఉన్న పార్టీని కేసీఆర్ కాపాడుకుంటే చాలని సూచించారు. కొందరు తామే కేసీఆర్‌ను నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, ఆయనను నడిపించే వారు ఉన్నారా అని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని కవిత వ్యాఖ్యానించారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనను తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ నాయకత్వంలో తప్ప ఎవరి నాయకత్వంలోనూ పని చేసేది లేదని స్పష్టం చేశారు.

# ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల ఈశాన్య రాష్ట్రాల ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఢిల్లీలో జరిగిందన్న విషయాన్ని కూడా మోదీ పేర్కొన్నారు. ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. దీంతో, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. 'గత నెలలో పహల్గాం దాడి తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్.. భారత్‌లో ఉగ్రవాదాన్ని వ్యాప్తిచేసేవారికి తగిన సమాధానం. పహల్గాంలో ఉగ్రవాదులు చేసింది మానవత్వంపై దాడి. ఇప్పుడు ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం ఏకమైంది' అని చెప్పుకొచ్చారు.%వాస్తవానికి ప్రధాని మోదీ నేడు సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉంది. అయితే, వాతావరణం అనుకూలించని కారణంగా ఈ పర్యటన రద్దైంది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సాహస క్రీడలకు హబ్‌గా మారే అవకాశాలు సిక్కింకు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. 'గ్యాంగ్‌టక్ లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో నేను నేరుగా పాల్గొనాలనుకున్నాను. అందుకు వాతావరణం సహకరించలేదు. సిక్కిం సాహస క్రీడలకు కేంద్రంగా మారే అవకాశం ఉంది. మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు కూడా ఈ దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని పేర్కొన్నారు.

# కాంతి ఖడ్గం

# ఇజ్రాయెల్ చేతిలో లేజర్ వెపన్

**తొలిసారి వార్‌లో వినియోగించినట్టు వెల్లడి**
**ప్రత్యర్థి డ్రోన్లను కూల్చేసినట్టు వీడియో రిలీజ్**
**ఐరన్ బీమ్ వ్యవస్థలో ఇదో సరికొత్త ఆయుధం**
**హెజ్‌బొల్లా దాడులను అడ్డుకునేందుకు చర్యలు**
**వైమానిక రక్షణ వ్యవస్థలు,**
**లేజర్ వ్యవస్థల మోహరింపు**
**యుద్ధ విమానాల సంస్థ**
**రాఫెల్ ఆధ్వర్యంలో తయారీ**
**ప్రపంచంలోనే ఇది తొలి వెపన్ అంటున్న ఐడీఎఫ్**



ఇజ్రాయెల్ తమ అమ్ముల పొదిలోని కాంతి ఖడ్గం శక్తిని యుద్ధంలో పరీక్షించింది. డజన్ల కొద్దీ ప్రత్యర్థి డ్రోన్లను కూల్చింది. తాము లేజర్ ఆయుధమైన ఐరన్ బీమ్ వ్యవస్థలో తక్కువ శక్తిమంతమైన ఆయుధం వాడినట్లు ఆ దేశ రక్షణ శాఖ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ప్రకటించాయి. ఈ సరికొత్త సిస్టమ్‌లో తక్కువ శక్తి లేజర్ బీమ్‌ను తాము ఇంటర్‌సెప్టర్‌గా యుద్ధంలో వాడినట్లు పేర్కొన్నాయి. దీన్ని ఈ ఏడాది ద్వితీయార్థంలో పూర్తిస్థాయిలో సైన్యానికి అందించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థను ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ అభివృద్ధి చేసింది. హెజ్‌బొల్లా నుంచి డ్రోన్ల ముప్పు పెరగడంతో అనుకున్న సమయం కంటే వేగంగా దీన్ని రూపొందించినట్లు రక్షణశాఖ వెల్లడించింది.

'ప్రస్తుత యుద్ధంలో మా వైమానిక రక్షణ వ్యవస్థలతో సహా.. లేజర్ వ్యవస్థలను కూడా మోహరించాము. అవి చాలా అద్భుతంగా పనిచేశాయి. శత్రువులు ప్రయోగించిన ఆయుధాలను అద్భుతంగా అడ్డుకొని పౌరుల ప్రాణాలు కాపాడటంతోపాటు.. దేశ ఆస్తులను రక్షించాయి" అని ఐడీఎఫ్, ఇజ్రాయెల్ రక్షణశాఖ వెల్లడించాయి. ఈ మేరకు ఐరన్ బీమ్ వ్యవస్థ విజయవంతంగా డ్రోన్లను కూల్చివేసిన దృశ్యాలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. మరోవైపు రఫేల్ సంస్థ చైర్మన్ యువల్ స్టైయింట్జ్ స్పందిస్తూ.."ప్రపంచంలోనే తొలిసారి అత్యంత శక్తిమంతమైన లేజర్‌ను పూర్తిగా వినియోగించి.. యుద్ధాల్లో ఇంటర్ సెప్టర్ వాడిన దేశంగా ఇజ్రాయెల్ నిలిచింది" అని పేర్కొన్నారు.ఇజ్రాయెల్ ఇప్పటివరకు మూడు శ్రేణుల్లో లేజర్ ఆయుధాలను అభివృద్ధి చేసింది. వీటిల్లో ఐరన్ బీమ్-ఎం అనేది భారీ వాహనాలపై అమర్చే శక్తిమంతమైన ఆయుధం. ఇది 50 కిలోవాట్ల శ్రేణి లేజర్‌తో ప్రత్యర్థి ఆయుధాలను కూల్చేస్తుంది. వివిధ లేయర్లు ఉండే రక్షణ వ్యవస్థల్లో భాగంగా దీన్ని వాడొచ్చు. ఐరన్ బీమ్‌లోనే తేలికపాటి వెర్షన్‌గా భావించి లైట్ బీమ్‌ను కూడా అభివృద్ధి చేశారు. దీన్ని చిన్న వాహనాలపై అమర్చి ఉపయోగించవచ్చు. ఇది 10 కిలోవాట్ల శ్రేణి హైఎనర్జీ లేజర్ ఆయుధం. యూఏవీలు, డ్రోన్ల దండుపై ప్రభావంతంగా పనిచేస్తోంది. దీంతో ప్రత్యర్థి డ్రోన్లను కూల్చడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే అని రఫేల్ కంపెనీ వెల్లడించింది. ఏకకాలంలో కొన్ని కిలోమీటర్ల దూరంలోని 10 లక్ష్యాలను ఇది కూల్చగలదు. ఇక.. యుద్ధ నౌకల పైనుంచి వినియోగించే నేవల్ ఐరన్‌బీమ్‌ను కూడా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్, రక్షణ శాఖ అభివృద్ధి చేశాయి. ఇది 100 కిలోవాట్ల హైఎనర్జీ లేజర్‌ను వాడి యుద్ధ నౌకలను రక్షిస్తుంది. యుద్ధనౌకలపై ఉన్న రక్షణ వ్యవస్థలు పెద్ద సంఖ్యలో దూసుకొస్తున్న ముప్పుతో (సాచురేటెడ్ అటాక్) బిజీగా మారినప్పుడు ఇది శక్తిమంతంగా పనిచేస్తుంది. కొన్ని వందల మీటర్ల నుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలోని ముప్పును ఇది అడ్డుకొంటుంది. ఇంటర్‌సెప్షన్‌కు అయ్యే ఖర్చు కూడా చాలా నామమాత్రమని తయారీ సంస్థ రఫేల్ చెబుతోంది.

## మావోయిస్టు నేత హిడ్మా అరెస్ట్

గుర్తించిందన్నారు. మావోయిస్టులు డివిఎఫ్ బృందంపై కాల్పులు జ రపడంతో, స్వీయ రక్షణ కోసం పోలీసులు కాల్పుల జరిపారన్నారు. ఈ సం దర్భంలో మావోయిస్టులు అడవిలోకి పారిపోయారని తెలిపారు, కానీ హిడ్మా సమీపంలోని పొదల్లో దాక్కునే ప్రయత్నంలో పట్టుబడ్డాడన్నారు. హిడ్మా ఒడిశాతో సహా ఈ ప్రాంతంలో ఏడు ప్రధాన హింసాత్మక సంఘటనల్లో పాల్గొ న్నారని పోలీసులు వెల్లడించారు. అతను ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఎపి సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్ట్ కార్యకలాపాలకు కీలక వ్యక్తిగా ఉన్నాడు. ఈ అరె స్టు లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం నిర్మూలనలో ఒక ప్రధాన విజయంగా భావిస్తు న్నారు. తొలుత మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా బలగాలకు చిక్కారు అని ప్రచారం జ రిగింది. ఆ తర్వాత పోలీసులు వివరాలు వెల్లడించిన తర్వాత బలగాలకు చిక్కిన హిడ్మా, అగ్రనేత హిడ్మా వేరని స్పష్టమైంది.

## ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు

## మా పేద విద్యార్థులకేనా?

మా పేద విద్యార్థులకేనా? మీ పిల్లలు చదివే కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా అమలు చేయాలని మీ అధికారులకు చెప్పండి. అలాగే ముఖ్యమంత్రిగా, సంక్షేమ మంత్రిగా, సంపన్న వర్గాల ప్రతినిధిగా మీరు కూడా మీ టాయిలెట్ ఈ రోజు నుండే కడుక్కోండి, మీ మంత్రులతో, అధికారులతో కడిగించండి, గాంధీ భవన్‌లో మీ సహచరులతో కడిగించండి. ప్రతి రోజూ ఆ ఫోటోలను వీడియోలను తెలంగాణ ప్రజలతో షేర్ చేసుకోండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

రేవంత్ రెడ్డి గారి బంగళాకు ఈ రోజు నుండి పోవడం మానేయాలని హౌస్ కీపింగ్ సోదరులకు మనవి. ప్రతిరోజూ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తూట్లుపొడుస్తున్నా, నిలదీయకుండా నిస్సిగ్గుగా అందులో బానిసలుగా కొనసాగుతున్న మా ఎస్సీ ఎస్టీ సోదరులు మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహకు ఈ పోస్టు అంకితం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. జై భీం.. జై తెలంగాణ.. అని ఆర్ఎస్పీ నినదించారు.

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు:

## రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు

భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు."గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు."ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.పాక్ ఆక్రమిత కశ్మీర్ మనదేనని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. అక్కడి ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అతి త్వరలో పీవోకేను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఢిల్లీలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు మన కుటుంబసభ్యులు అని రాజ్‌నాథ్ తెలిపారు. భౌగోళికంగా వేరు పడిన వారు ఎప్పటికైనా ఇండియాలో కలుస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ చాలా బలంగా ఉందన్నారు. పీవోకేలోని చాలా మంది ప్రజలు ఇండియాలో కలవాలని కోరుకుంటున్నారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. కొంతమంది మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారని ఆయన వివరించారు. పీవోకే ప్రజలు ఏదో ఒక రోజు భారత్‌లో ఏకమవుతారని.. ఆ రోజు ఎంతో దూరంలో లేదన్నారు. పీవోకే దానంతట అదే వస్తుందని.. అక్కడున్న వారికి ఇండియాతో దృఢమైన బంధాలు ఉన్నాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. పీవోకేలోని మెజారిటీ ప్రజలు భారత్‌లో కలవాలని కోరుకుంటున్నారని.. కొందరు మాత్రమే తప్పుదారి పట్టారని చెప్పుకొచ్చారు. మనం ఏదైనా చేయగలమని.. అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా అవసరమని స్పష్టం చేశారు రాజ్‌నాథ్. మేకిన్ ఇండియా ఆవశ్యకత ఏంటో ఆపరేషన్ సిందూర్‌తో అందరూ గ్రహించారని వ్యాఖ్యానించారు.

## మద్యం తాగిన తర్వాత మనిషి

## మృగంలా మారుతాడు

ఎలా కల్పించాలి ' అని జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. దోషి చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. కార్డియాలజిస్ట్ అయిన ఒక వ్యక్తి భార్యతో విడిపోయి వారణాసిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో తన ఏడేళ్ల కుమార్తెపై అత్యాచారానికి పాల్పడి భార్యకు విషయం తెలియజేశాడు. కుమార్తెను తన వద్దకు తెచ్చుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది.న 2018 నాటి ఈ సంఘటనలో నిందితుడిని న్యాయస్థానం దోషిగా తేల్చి శిక్ష విధించింది. దీనిపై సుప్రీంని ఆశ్రయించగా, అతడి పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

## దాడి చేయాలని అనుకున్నాం

## భారత్ ముందుగా అటాక్ చేసింది

ఈ వ్యాలు చేశారు. పాక్ ఆర్మీ ఫీల్డ్ మార్షన్ ఆసిమ్ మునీర్ నేతృత్వంలో పాక్ సైన్యం మే 10 ఉదయం ప్రార్థనల తర్వాత భారతదేశంపై దాడి చేయాలని ప్లాన్ చేసినట్లు చెప్పారు. అయితే, తెల్లవారకముందే పాకిస్తాన్‌లోని వివిధ ప్రావిన్సుల్లోని వైమానిక స్థావరాలపై భారత్ లాంగ్ రేంజ్ సూపర్ సోనిక్ మిస్సైల్ బ్రహ్మోస్ ని ప్రయోగించిందని పాక్ ప్రధాని అన్నారు.."మే 9-10 రాత్రి, భారత దురాక్రమణకు మేము తగిన విధంగా స్పందించాలని నిర్ణయించుకున్నాము. గుణపాఠం నేర్పడానికి ఫజ్ర్ ప్రార్థనల తర్వాత ఉదయం 4.30 గంటలకు మన సాయుధ దళాలు చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. కానీ ఆ గంట రాకముందే, భారతదేశం మరోసారి బ్రహ్మోస్‌ను ఉపయోగించి క్షిపణి దాడిని ప్రారంభించింది, రావల్పిండిలోని విమానాశ్రయంతో సహా పాకిస్తాన్‌లోని వివిధ ప్రావిన్సులను లక్ష్యంగా చేసుకుంది" అని షరీఫ్ లాచిన్‌లో తన ప్రసంగంలో అన్నారు.పాకిస్తాన్‌పై మే 10న భారత్ తీవ్ర దాడి చేసింది. భారత సైనిక స్థావరాలు, సివిల్ ఆస్తుల్ని లక్ష్యంగా చేసుకుని డ్రోన్, క్షిపణులని పాకిస్తాన్ ప్రయోగించిన తర్వాత, భారత్ పాక్ వైమానిక ఆస్తులే లక్ష్యంగా విరుచుకుపడింది. పాక్ సైన్యం హెడ్ క్వార్టర్ అయిన రావాల్పిండికి సమీపంలో ఉన్న నూర్ ఖాన్‌తో పాటు, రఫీకి, మురిద్, రహీమ్ యార్ ఖాన్, సుక్కూర్ మరియు చునియన్‌లోని పాకిస్తాన్ సైనిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసింది. స్కార్డు, భోలారి, జకోబాబాద్ మరియు సర్గోధాలోని వైమానిక స్థావరాలు కూడా విస్తృతంగా దెబ్బతిన్నాయి. మొత్తం 11 పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత్ విరుచుకుపడింది.

## గిగ్ వర్కర్ల హక్కులకు

## కాంగ్రెస్ పెద్దపీట.. రాహుల్

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గిగ్ వర్కర్ల (ఆన్‌లైన్ వేదికల ద్వారా పనిచేసేవారు) హక్కులు, సంక్షేమంపై గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ కార్మికులు తనతో పంచుకున్న ఆవేదనను గుర్తుచేసుకున్నారు. "మాకు రేటింగ్ కాదు, హక్కులు కావాలి. మేము మనుషులమే కానీ, బానిసలం కాదు" అని వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తన మదిలో బలంగా నాటుకుపోయాయని ఎక్స్ (ట్విట్టర్)లో పేర్కొన్నారు. గిగ్ కార్మికుల భద్రత, న్యాయమైన ఒప్పందాలపై కర్నాటక ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చారిత్రాత్మకమైందని అభివర్ణించారు.

కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల హక్కులు, గౌరవం, భద్రతకు హామీ ఇస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేయడం చారిత్రాత్మక ముందడుగు అని రాహుల్ ప్రశంసించారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని గిగ్ కార్మికులు మనకు ఆహారం, నిత్యావసర వస్తువులు చేరవేస్తారని అన్నారు. అయినప్పటికీ, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎలాంటి వివరణ లేకుండా యాప్‌ల నుంచి వారిని బ్లాక్ చేయడం, అనారోగ్యానికి గురైతే సెలవులు కూడా మంజూరు కాకపోవడం, వారికి చెల్లించే మొత్తాలు పారదర్శకత లేని అల్గోరిథమ్‌ల ద్వారా నిర్ణయించబడటం వంటివి గిగ్ వర్కర్ల ప్రధాన సమస్యలని ఆయన వివరించారు.

## ఏంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట

### -ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేపిఎస్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ కు సన్మానం



మెట్రో న్యూస్ సదాశివపేట:ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం మెదక్ ప్లాంట్ ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ మద్దతు తెలిపిన కేపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్రశేఖర్ విజయం సాధించడంతో ఏంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు పేర్కొన్నారు. గురువారం సదాశివపేటలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏంఆర్ఎఫ్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కేపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్రశేఖర్, యూనియన్ జనరల్ సెక్రెటరీ మల్లేశంలను ఏఐటీయూసీ నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నీరుడి సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుల కోసం నిరంతరం అండగా స్థానికంగా ఉంటూ కార్మికుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాంటి నాయకుడిని కార్మికులంతా గెలిపించుకున్నారన్నారు.కార్మికులకు అన్యాయం చేసే కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పారన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్, ఏఐటిసి ఎంఆర్ఎఫ్ కార్మికుల సంక్షేమానికి కెపిఎస్, ఏఐటీయూసీలు కలిసి పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకట రాజ్యం, సదాశివపేట మండల కార్యదర్శి శంకరప్ప, అమీన్ పూర్ మండల కార్యదర్శి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తాజొద్దీన్, షఫీ అహ్మద్, ఎంఆర్ఎఫ్ నాయకులు నారాయణ, ముజీబ్, రాచయ్య స్వామి, ఆణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడాలి : శాస్త్రవేత్త డాక్టర్ కే రాజశేఖర్



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : రైతులు పంటలకు రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడి ఖర్చులను తగ్గించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ కే రాజశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని ధర్మపురి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారులతో కలిసి నిర్వహించారు. శాస్త్రవేత్తలు రాజశేఖర్, శివ చరణ్ రైతులతో మాట్లాడుతూ విత్తనాలను 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తరువాతనే విత్తుకోవాలని సూచించారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు, కాయకుళ్లు, సోయాబీన్ ,పంటలో కాండపు ఈగ, పెంకు పురుగు, మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు, శనగ లో ఎండు తెగులు, కందిలో మారుకా మచ్చల పురుగు నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ సౌదీ, వ్యవసాయం విస్తరణాధికారి, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడాలి : శాస్త్రవేత్త డాక్టర్ కే రాజశేఖర్



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : రైతులు పంటలకు రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడి ఖర్చులను తగ్గించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ కే రాజశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని ధర్మపురి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారులతో కలిసి నిర్వహించారు. శాస్త్రవేత్తలు రాజశేఖర్, శివ చరణ్ రైతులతో మాట్లాడుతూ విత్తనాలను 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తరువాతనే విత్తుకోవాలని సూచించారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు, కాయకుళ్లు, సోయాబీన్ ,పంటలో కాండపు ఈగ, పెంకు పురుగు, మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు, శనగ లో ఎండు తెగులు, కందిలో మారుకా మచ్చల పురుగు నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ సౌదీ, వ్యవసాయం విస్తరణాధికారి, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గురుకులానికి నజరానా



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గరేపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం లో ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందుకు గాను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల విద్యాలయ అభివృద్ధి కోసం రూ.ఐదు లక్షల చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ఈనెల 28న హైదరాబాదులోని ప్రజా భవన్ లో ప్రిన్సిపాల్ గిరిజను అభినందించి సన్మానించారు.గర్రెపల్లి గురుకుల విద్యార్థులు విద్యలో రాణించి మంచి ఫలితాలు సాధించినందుకు పలువురు ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపక సిబ్బందిని అభినందించారు.

# ప్రభుత్వ నిధులను ఆలయాలకు కేటాయించిన ఘనత కేసీఆర్‌దే : మాజీ మంత్రి జోగురామన్న



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు నిధులు కేటాయించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బేల మండలం సిర్సన్న గ్రామంలో నూతనంగా నిర్మించిన మార్కండేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు , అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి రూ. 21 వేలను అందజేశారు. ఆలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు.

ప్రభుత్వ నిధులు ఆలయాలకు కేటాయించడం కేసీఆర్‌కే మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. సనాతన హిందూ ధర్మాన్ని మరింత ప్రజలకు చేరువ చేస్తూ యాగాలతో పాటు యజ్ఞాలు చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తూ, శాంతి స్థాపనతో పాటు మానసిక ప్రశాంతతను అలవర్చుకోవచ్చన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రవుత్ మనోహర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్యాం ప్రమోద్ రెడ్డి, నాయకులు సతీష్ పవర్, విపిన్, మాస్క తేజీరావు, బాల్ చ%శీ%దర్, దేవన్న, దీపక్ గౌడ్ , సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వేదనతోనే పంచాయతీ కార్యదర్శి మృతి.. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు బలరాం



సత్యమేవ జయతే – జగిత్యాల

జగిత్యాల : మంచిర్యాల జిల్లా ఇందన్ పల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తున్న ఎర్రోజు చంద్రమౌళి పని ఒత్తిడి, మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులతోనే గుండెపోటుతో మృతి చెందాడని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు బలరాం ఆరోపించారు. మంచిర్యాల జిల్లాలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జగిత్యాల పట్టణానికి చెందిన చంద్రమౌళి బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు గురువారం నిర్వహించగా పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు, టీఎన్జీవో, టీజీవో, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా జగిత్యాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులు రాత్రనకా, పగలనకా కష్టపడుతూ గ్రామాలలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వం నుండి బడ్జెట్ రాకపోయినా గ్రామ పంచాయతీలలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వము నుండి ఒత్తిడి వస్తుండడంతో స్వంతంగా డబ్బులు ఖర్చు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని, గ్రాంట్ ఉన్నప్పటికీ ఆ బిల్లులు మంజూరు కాక పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

గుండెపోటుతో మృతి చెందిన చంద్రమౌళికి ప్రభుత్వం నుండి దాదాపు నాలుగు లక్షల రూపాయలు బిల్లులు రావాల్సి ఉందని, ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి, యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో చాలా రోజుల నుండి మానసిక వేదన అనుభవిస్తున్నాడన్నారు. ఓవైపు పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదనతో చంద్రమౌళి మృతి చెందాడని అన్నారు. చంద్రమౌళి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పూదరి నరేందర్, బాబురావు, శ్రవణ్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, టీఎన్జీవో జగిత్యాల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు రామ్ కిషన్ రావు, నయీమ్, సిద్దిపేట జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మురళి, సంతోష్, నాయకులు శ్రీనివాస్ నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా ఇంటి నిర్మాణం,రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి..

### . జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత



సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : నిరుపేదలు, నిరుద్యోగుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీఅర్ఎస్ పట్టణ, మండల నాయకులతో కలిసి ఆమె గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టే విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంట కే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంటలో ఇల్లు కడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తధనుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు.

తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణ బిల్లులను అప్పటి బీఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వంమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇత్తేసీ పొత్తు కూడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు.

నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూ ల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు.పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణలు అందించాలని వసంత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాణి సాయి కుమార్, ఉదయ శ్రీ,మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ ఎంపీటీసీలు నాగరాజు, రాజేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ శ్రీరాముల సత్య నారాయణ, మహేందర్, నాయకులు గంగారం, ప్రశాంత్ రావు, సోహెల్, శ్రీను, గంగాధర్,రామచంద్రం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం.. ఆరుగురు కార్యదర్శిలపై బదిలీ వేటు

సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు: విధుల్లో అలసత్వంపై వహించిన అధికారులపై వేటుపడింది. వివరాల్లోకి వెళ్తే.. మునుగోడు మండలాల్లో పనిచేస్తున్న ఆరుగురు కార్యదర్శులపై బదిలీ వేటు పడింది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గ్రామపంచాయతీ జిల్లా అధికారులు, నియోజకవర్గ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో విధుల పట్ల అలసత్వం వహిస్తున్న కార్యదర్శులపై ఆరా తీశారు. పలువురు సదరు కార్యదర్శులపై ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విధుల పట్ల అలసత్వం వహించిన ఆరుగురు కార్యదర్శులను డీపీవో బదిలీ చేశారు. ఎంతటి వారైనా సక్రమంగా విధులు నిర్వహించకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్రసాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం
# -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద

**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద**

**లిటీజేఎఫ్ 25 వసంతాల రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ...**

సత్యమేవ జయతే,మే 29, కుత్బుల్లాపూర్ ప్రతినిధి: తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే )143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సమక్షంలో కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుధీర్ మంకాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, బి. విజయ్ శేఖర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో, మారుతి సాగర్ సారథ్యంలో జరగనున్న రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివాజీ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ కుంట అనిల్ కుమార్, టీయూడబ్ల్యూజె హెచ్ -143 కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి, టెంజు అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాజిరెడ్డి, రమణ,





సంతోష్, సంతోష్ రెడ్డి,కృష్ణ పంతులు, బాన్సాడ వెంకటేష్, జుట్టు సాయిలు, కళ్యాణ్, ఎర్రం పెంటయ్య, అనంతరావు, శివ, సతీష్, ఎన్. శివ కుమార్, పాండురంగం, పి. శివ కుమార్, ప్రసాద్, రవి, మణి తదితరులు పాల్గొన్నారు.

# క్యూలైన్‌లో పాస్ పుస్తకాలు..
# కోరుట్లలో జీలుగు విత్తనాల కోసం రైతుల కష్టాలు



సత్యమేవ జయతే - కోరుట్లకోరుట్ల: కాంగ్రెస్ పాలనతో అన్నతలకు విత్తనాల బాధ తప్పడం లేదు. ప్రభుత్వం అలసత్వం, అధికారుల్లో సన్నదత లేకపోవడంతో తొలకరి కురిసినా విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తిప్పలు పడుతున్నారు. రోజూ తెల్లారకముందే వ్యవసాయ కార్యాలయాల వద్ద విత్తనాల కోసం క్యూలైన్లు కడుతున్నారు. తమ వంతు కోసం నిరీక్షించి.. పాసు పుస్తకాలు, చెప్పులను వరుసలో పెడుతున్నారు.

జగిత్యాల జిల్లా కోరుట్లలో జీలుగు విత్తనాల కోసం రైతులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్ని కావు. కోరుట్ల వ్యవసాయ కార్యాలయం ముందు విత్తనాల కోసం రైతులు పట్టాదార్ పాస్‌పుస్తకాలను క్యూ లైన్లలో పెట్టారు. పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో జీలుగు విత్తనాల కోసం తరలి వచ్చారు. దీంతో కార్యాలయం తెరువక ముందే గేటు నుంచి పట్టా పాస్ బుక్‌లను క్యూ లైన్‌లో ఉంచి ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జీలుగు విత్తనాలకు ఇబ్బందులు లేకుండే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిలుగు విత్తనాలకు ఇబ్బంది పడాల్సి వస్తుందని, విత్తనాల రేటు కూడా రెండింతలు చేశారని రైతులు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అగ్రికల్చర్ ఆఫీస్‌కు వెళ్లేలోపు కార్యాలయ సిబ్బంది పట్టాదార్ పాస్ బుక్‌లను తీసుకెళ్లారు.

# లాల్ సింగ్ నాయక్ గ్రంథాలయ
# కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి : భూక్య రవి నాయక్

సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : లంబాడాలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. చుంచుపల్లి మండలం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం రుద్రంపూర్ తండాలో మాలోత్ గీత కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ..గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక సీటు ఇచ్చి లంబాడాలకు ప్రాధాన్యత తగ్గించారన్నారు.అయినా కూడా కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి విజయానికి ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ తరఫున కృషి చేశామన్నారు.



రాష్ట్ర నామినెట్ పదవుల్లో కూడ గిరిజన లంబాడాలకు సముచిత స్థానం కల్పించలేదని, ఉమ్మడి జిల్లా నుండి ఒక్క పదవి కూడ లంబాడాలకు ఇవ్వలేదని విమర్శించారు. త్వరలో ప్రకటించనున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవిని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లాల్ సింగ్ నాయక్‌కు ఇవ్వాలన్నారు. లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వడం ద్వారా గిరిజన లంబాడాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ నాయకులు బోడ లక్ పతి, బానోత్ చందర్, బానోత్ హరి, బోడ రామ చందర్, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ పితామహుని జన్మదిన వేడుకలు







సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి మెదక్ జిల్లా కౌడిపల్లి రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి జర్నలిస్టు అయిన రామానంద చటర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, హాజరయ్యారు. ముందుగా రామానంద చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటి జర్నలిస్ట్ అయిన రామానంద చటర్జీ పేరుతో భారతదేశంలో తొలిసారిగా మెదక్ జిల్లా కౌడిపల్లి లో నాగరాజు, ఆధ్వర్యంలో ఆయన పేరుతో ప్రెస్ క్లబ్ నీ ప్రారంభించి ఆయనని స్మరించుకోవడం జర్నలిస్టులకు గర్వించదగ్గ విషయం అని అన్నారు. జర్నలిస్టులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అవినీతిని వెలికి తీసినప్పుడే జర్నలిస్టులకు విలువ అనేది దక్కుతుంది అలాగే రాజకీయ నాయకులు గాని ప్రజా ప్రతినిధులు గాని ప్రజలకు సేవ చేస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడినప్పుడే గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రెస్ క్లబ్ మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బిసి ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్, కొల్చారం మండల్ మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, జర్నలిస్టులు, జర్నలిస్ట్ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐడియా అదుర్స్.. సందర్శకులను ఆకట్టుకుంటున్న పెద్దపల్లి మున్సిపాలిటీ



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ ఆధ్వర్యంలో వేస్ట్ మెటియల్ పాత టైర్లు, ప్లాస్టిక్ బాటిల్స్‌తో అలంకరణ సామగ్రి తయారు చేస్తున్నారు. సందర్శకులను ఆకర్షించే విధంగా మున్సిపల్ కార్యాలయ మొదటి అంతస్తులో పాత టైర్లుతో కుర్చీలు, టీ పాయ్ ఏర్పాటు చేశారు.అలాగే మొక్కల రక్షణగా గార్డ్ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ బాటిల్స్‌కు రంగులు వేసి అందులో మట్టి పోసి అలంకరణ మొక్కలు పెంచుతున్నారు. గార్డెన్‌లో పువ్వులు, పండ్లు, టమాట, వంకాయ, క్యాబేజీ కురగాయల మొక్కలు పెంచతున్నారు. దీంతో సందర్శకులు ఫిదా అవుతున్నారు.

## పంటల మార్పిడీతోనే సంవృద్ధిగా పోషకాలు.. శాస్త్రవేత్త విజయ్ కుమార్



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : ఒకే రకమైన పంటలను సాగు చేయడం వల్ల పొలాల్లో భూసారం తగ్గుతుందని దీంతో పంట దిగుబడి తగ్గుతుందని, పంటల మార్పిడీ వల్ల భూమిలోని పోషకాలు సంవృద్ధిగా అందుతాయని సస్యరక్షణ శాస్త్రవేత్త పీ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని హెగ్డోలి లో కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అనుసంధానంతో రైతులకి రైతు మంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

యూరియా వాడకాన్ని తగ్గించడం, అవసరం మేరకే రసాయనాల వినియోగంపై శాస్త్ర వేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, పంట పూర్తయ్యే వరకు దానిని భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, పుప్పాల శంకర్, డాక్టర్ ఎం శ్వేత, మండల వ్యవసాయ అధికారి నిషిత, పశు వైద్య అధికారి సురేష్ కుమార్, రైతులు నాగం సాయిలు, అర్జున్ రావు, సాయినాథ్, శివరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా తోనే శారీరక, మానసిక ఆరోగ్య



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : యోగా సాధనతోనే శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని యోగా ఇన్ స్ట్రక్టర్ లు సత్తిష్ గౌడ్, జ్యోతి అన్నారు. అంతర్జాతీయ యోగ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు వేయించారు.ప్రజలకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా నిర్వహిస్తున్న యోగాకేంద్రాన్ని మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని తెలిపారు. మండలకేంద్రంలోని ఆరోగ్య కేంద్రములో ప్రతిరోజు ఉదయం సాయంత్రం యోగా, ఆసనాలు అభ్యాసనం చేస్తున్నామని, దీంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి ఈ ఆసనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఉదయం సాయంత్రం మండల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రమణి, శాంత, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

### నిందితులను అరెస్టు చేయాలి



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్‌నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నువ్వుల శైలజ గ్రామంలోని గ్రామ సమైక్య వివో గా విధులు నిర్వహిస్తున్నారు గ్రామంలో ఐకెపి సెంటర్లో ఈ నెల 15వ తారీఖున అదే గ్రామానికి చెందిన కమ్మరి వంశీ కమ్మరి వివేక చారి ఐకెపి సెంటర్ వద్దకు వెళ్లి మా వడ్లు తూకం వేయాలని వీరిని డిమాండ్ చేశారు మీ సీరియల్ రాలేదని చెప్పడంతో మీ సీరియల్ వచ్చిన తర్వాత కాంట పెడతామని చెప్పడంతో శైలజ శైలజ భర్త మహేష్ మీద దాడి చేసి వారిని కులం పేరుతో దూషించారు వాడరాన్ని పదజాలాలతో వారిని తిట్టడం జరిగింది అదే రోజు నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో వీరిపై ఫిర్యాదు చేయడం జరిగింది మే 19 తారీకున తూప్రాన్ డి.ఎస్.పి గారు ఎంక్వైరీ చేయడం జరిగినది వీరిపై పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది కానీ ఇప్పటివరకు వారిని అరెస్టు చేయడం లేదు కావున దళిత సంఘాల నాయకులు మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరు సంజీవ మాల మహానాడు సమయుక్త కార్యదర్శి ఊరట్ల శివ వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు వీరికి పోలీస్ స్టేషన్లో బెల్ ఇవ్వకుండా జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో మాల మానాడు జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్ కుమార్ మాల మహానాడు సంయుక్త కార్యదర్శి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మన్నె బిక్షపతి బంజారా బేరి నాయకులు కాట్రోత్ శంకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీబ్యారేజ్ సెక్యూరిటీ గార్డ్‌పై దాడి.. వరంగల్ ఎంజీఎంకు తరలింపు




సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : మహాదేవపూర్ మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ లక్ష్మీ బారేజ్ వద్ద సెక్యూరిటీ గార్డ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. మహారాష్ట్ర చెందిన ఓ వ్యక్తి తన వాహనంలో మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు వచ్చి గేటు తెరవాలని సెక్యూరిటీ గార్డ్ రవీందర్‌ను అడిగారు. గేటు తెరిచేందుకు సెక్యూరిటీ గార్డు ససేమిర అనడంతో ఆగ్రహం వ్యక్తంచేసిన వారు.. బండలతో అతనిపై దాడికి పాల్పడ్డారు.
తీవ్రంగా గాయపడిన రవీందర్‌ను తోటి సిబ్బంది వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ ఘటన మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. కరెంట్ షాక్‌తో 8 బర్రెలు మృతి



సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలో విషాదం చోటుచేసుకున్నది. ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఎనిమిది బర్రెలు చనిపోయాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలులతో కరెంటు వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ సిబ్బందికి గ్రామస్తులు సమాచారం అందించినప్పటికీ వాటిని మరమ్మతులు చేయలేదు. ఈక్రమంలో గురువారం ఉదయం మేతకు వెళ్లిన బర్రెలకు విద్యుత్ వైర్లు తగిలాయి. ఎనిమిది బర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని బాధ్యత రహితమైన మాటల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి. ప్రగతిశీల.మహిళా.సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి. వై గీత...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..పేద విద్యార్థుల పట్ల వివక్షత పూరితంగా మాట్లాడినటువంటి అలుగు హర్షినిని విధుల నుండి తొలగించాలి.ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వై ఈ సందర్భంగా వై గీత మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ ఆఫీసర్ అలుగు హర్షిని ప్రిన్సిపల్ సమావేశంలో విద్యార్థుల విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగిస్తే తప్పు లేదని అనడం అత్యంత వివాదాస్పదమైన వివక్షతతో కూడిన విషయం సెక్రెటరీ అలుగు హర్షిని కి చిత్తశుద్ధి ఉంటే తన కార్యాలయాన్ని తనే శుభ్రం చేసుకొని తన కార్యాలయంలోని టాయిలెట్స్ అన్నింటిని శుభ్రం చేసి చూపించాలి పేద విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్య ఆరోగ్యకరమైన బోధన పరిశుభ్రమైన పరిశ్రమను కల్పించే లక్ష్యంతో ఏర్పర్చిన గురుకుల పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాల్సింది పోయి విద్యార్థులతో మరుగుదొడ్లు శుభ్రం చేయించకపోవడం మా బాధ్యత రాహిత్యం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాలి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి పరిశుభ్రమైన పరిసరాలను అత్యంత విలువైన భావి భారతమైన పౌరులను తయారుచేసే గురుకులాల మీద ఖర్చు చేసే ప్రతి రూపాయి దేశాభివృద్ధిలో భాగమేనని గ్రహించాలి నిరుపేద విద్యార్థుల విద్య అభివృద్ధి పైన శ్రద్ధ పెట్టాల్సింది పోయి కక్షపూరితంగా వివక్షపూరితమైనటువంటి మాటలు మాట్లాడడం బాధ్యతరహితమైనటువంటి మాటలను బేశరత్తుగా వెనక్కి తీసుకోవాలి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి ఎస్సీ గురుకులాల సెక్రెటరీ అలుగు హర్షిని తన విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు..

## ఎర్రజెండాకు వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు రాం చంద్రారెడ్డి



సత16వ వర్ధంతిని గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ పేదలు, కూలీలను కూడగట్టి ఎర్రజెండాకు వన్నెతెచ్చిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. పేదలు, కష్టజీవుల కోసం నిరంతరం ఎర్ర జెండా నీడలో పనిచేసిన ఉద్యమ నాయకుడని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి కుమారులు భూపాల్ రెడ్డి ,మణిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, సీపీఎం మండల కార్యదర్శి వర్ధన్ సైదులు, సీనియర్ నాయకులు బి రాములు , శివకుమార్, మహిళా సంఘం నాయకురాలు. నిర్మల, సైదమ్మ, మాజీ సర్పంచి లింగారెడ్డి ,వెంకటయ్య, చంద్రయ్య, బాలయ్య, అంతయ్య, చిన్న అంజయ్య, వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత, కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ డైరెక్టర్ కే తరుణ్ కుమార్

కరీంనగర్: పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ప్లాస్టిక్ ను వాడొద్దని కేంద్ర పర్యావరణ అండ్ అటవీ శాఖ డైరెక్టర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో బుధవారం పర్యటించారు. ముందుగా జీఎం కార్యాలయం ఆవరణలో 22 మే నుంచి 5 జూన్ వరకు నిర్వహిస్తున్న పర్యావరణ వక్షోత్సవాల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉద్యోగులకు జ్యూట్ బ్యాగ్స్ అందజేశారు. తదుపరి జీఎం కార్యాలయ ఆవరణ లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని, ముఖ్యంగా ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ ను అసలే వాడద్దని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఓసిపి–1 ఉపరితల గని రెమిడేషన్ ప్లాన్ లో



భాగంగా జూలపల్లి, ముల్కలపల్లి, పన్నూర్, రత్నాపూర్, నాగేపల్లి గ్రామాలలో చేపట్టిన చెక్ డ్యామ్ లు, సీసీ రోడ్లు, సోలార్ లైట్లు, ఇంకుడు గుంతలు, బస్ షెల్టర్లు, ప్లాంటేషన్ పనులను పరిశీలించారు.ఓసిపి–1 ఉపరితల గని లోని వ్యూ పాయింట్, పండ్ల మొక్కల పెంపకం, విండ్ బ్యారియర్, గ్రీన్ బ్యారియర్, ఎస్ టి పి ప్లాంట్ మొదలగునవి పరిశీలించారు. ఓసీపీ –1 రెమిడేషన్ ప్లాన్ లో భాగంగా చేపట్టిన పనుల వివరాలను రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ సైదులు, ఎస్వోటూ జీ ఎం ఎం రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ వై వి.శేఖర్ బాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఎన్విరాన్మెంట్స్ డీజీఎంలు పి.రాజారెడ్డి, కిషన్, సివిల్ డీ జీయం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫారెస్ట్రీ విభాగాధిపతి కళ్యాణ్,కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం అధికారులు సిహెచ్. శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటలతోపాటు భూసారాన్ని పెంచుకోవాలి : వ్యవసాయ శాస్త్రవేత్త భరత్ భూషణ్.

సత్యమేవ జయతే – మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ : రైతులూ పంటలతోపాటు భూసారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని డాట్ సెంటర్ వ్యవసాయ శాస్త్రవేత్త భరత్ భూషణ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ‘ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు సేంద్రియ ఎరువులను పూర్తిగా మరిచి రసాయన ఎరువులపైనే రైతులు ఆధారపడుతున్నారని తెలిపారు. ఇది భవిష్యత్తు తరాలకు విఘాతం కలిగించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సేంద్రీయ ఎరువులు ఏమాత్రం తగ్గకుండా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రసాయన ఎరువుల మూలంగా భూమిలో సారం పూర్తిగా కోల్పోయి



నిస్సారంగా మారే అవకాశం ఉందని తెలిపారు. భూసారం తగ్గకుండా ఉండాలంటే రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు.పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ పరిశోధన కేంద్రంలో రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయబడతాయని, రైతులు కేంద్రాన్ని సందర్శించాలని కోరారు. కొన్ని విత్తనాలపై సబ్సిడీ ఉంటుంది. మరికొన్ని విత్తనాలకు సబ్సిడీ ఉండదని తెలిపారు.
అనంతరం లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన తూర్పారబట్టే యంత్రం కొనేందుకు బ్యాంకు రుణం ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో దేవరకద్ర ఏడీఏ రాజేంద్ర అగర్వాల్, ఏవో మురళీధర్, పశువైద్యాధికారి మధుసూదన్, ఏఈవోలు ప్రసాద్ బాబు, మానస, సీతారాం, తస్లీమా బేగం, వివిధ గ్రామాల రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలి

సత్యమేవ జయతే – మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ : రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది, నారాయణపేట జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే ప్రభుత్వానికి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకుడు నర్సన్ గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్, నాయకులు రమేష్, రాజేష్, నర్సింలు, నిఖిల్, వెంకటేష్, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి : ఎమ్మెల్సీ నెల్లికంటి



సత్యమేవ జయతే – మునుగోడు

మునుగోడు : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మునుగోడు మండలం సింగారం గ్రామంలో సీపీఐ 15వ మండల మహాసభ ఉప్పునూతల రమేశ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి హాజరై అమరవీరులకు నివాళులర్పించి అరుణ పతాకాన్ని ఎగురవేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. దేశంలో మొత్తం రైతన్నలు, ప్రజలకు పార్టీ నాయకత్వం వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని, బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమన్నారు. నరేంద్ర మోదీ వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని కార్పొరేట్‌కు అప్పగించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, జర్నలిస్టులు మీద దాడులు, ప్రజల మధ్య మీద రెచ్చగొట్టే విధంగా మత విద్వేషాలకు పాల్పడుతుందన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుంది. ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు. ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేసి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ నుండి కృష్ణాపురం వరకు పొడిగించాలన్నారు. నల్లగొండ జిల్లాకు ప్రాజెక్టుల విషయంలో గానీ, త్రాగు నీరు కోసం పార్టీ నిర్విరామంగా పోరాటం చేసినట్లు చెప్పారు. రాబోయే కాలంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై పోరాటాలు సాగించాలన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే ప్రజల పక్షాన నిలబడతారు, గెలిపించుకోవడం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుజ రామచంద్రం, బోలుగూరి నరసింహ, తీర్పాటి వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య, ఈదులకంటి కైలాస్, ప్రజానాట్య మండలి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ ఆలేరులో నిరసన

సత్యమేవ జయతే – ఆలేరుఅలేరు : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడిపల్లిలో ఓ పెండ్లి వేడుకలో ఫొటోగ్రాఫర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం ఆలేరు మండల ఫొటోగ్రాఫర్లు స్వచ్ఛందంగా స్టూడియోలు బంద్ చేసి ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ.. పెళ్లిళ్లలో ఫొటోగ్రాఫర్లు తమ వృత్తి రీత్యా పని చేసుకుంటుండగా కస్టమర్లకు సంబంధం లేకుండా ఇతర వ్యక్తులు మద్యం సేవించి వచ్చి మొబైల్ లో ఫొటోలు తీయాలని వాగ్వివాదానికి దిగుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం, భౌతిక దాడులకు పాల్పడుతున్నట్లు తెలిపారు.
ఇలాంటి దాడులను అరికట్టి, దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల మండలాధ్యక్షుడు రాయపురం నరసింహులు, ప్రధాన కార్యదర్శి కోల నరేశ్, ఫోటోగ్రాఫర్లు ఇప్పకాయల ప్రభాకర్, శనిగరం శ్రీనివాస్, ఆకుబత్తిని ప్రభాకర్, గుండు మధుసూదన్, సీసా రాజేశ్, అశోక్, వెంగల్ దాసు శ్రీకాంత్, గంజి వెంకటేశ్, చింతల ఉదయ్, వట్టపల్లి శివ, వినయ్, భరత్ కుమార్, ఈశ్వర్ పాల్గొన్నారు.



# ఫార్మాసిటీపై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలి : సబితాఇంద్రారెడ్డి



సత్యమేవ జయతే – రంగారెడ్డి

రంగారెడ్డి : ఫార్మాసిటీపై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని, ఫార్మాసిటీని రద్దుచేస్తే ఆ భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సబితాఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నేతృత్వంలో పలువురు బీఆర్ఎస్ నేతల బృందం ఫార్మాసిటీ బాధిత ప్రాంతాల రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఫార్మాసిటీపై ప్రభుత్వం పూటకో మాట మారుస్తోందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దుచేసి ఆ భూములను తిరిగి రైతులకు ఇస్తామని ఆ పార్టీ నాయకులు రైతులకు హామీ ఇచ్చారని అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫార్మాసిటీని రద్దుచేస్తున్నామని పార్టీ నేతలు ప్రకటించారని, కానీ ప్రభుత్వం మాత్రం ఫార్మాసిటీని అక్కడే నిర్మిస్తామని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు. ఫార్మాసిటీని రద్దుచేస్తే వెంటనే ఆ భూములను తిరిగి ఆ రైతులకే అప్పగించి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, స్థానిక శాసనసభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఫార్మా అనుబంధ గ్రామాల్లో పర్యటించి తమ పార్టీని గెలిపిస్తే ఫార్మాసిటీని రద్దుచేసి ఆ భూములను రైతులకే ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తటంలేదని విమర్శించారు. ప్రభుత్వం మాట ప్రకారం ఫార్మాసిటీ విషయంలో తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు.

భూసేకరణ సందర్భంగా కొంతమంది రైతులకు సగం భూములకే పరిహారం అందిందని మిగతా భూములకు కూడా పరిహారం ఇస్తామని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని, ప్రభుత్వం మారటంతో మిగులు భూములున్న రైతులకు ఇప్పటివరకు పరిహారం రాలేదని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో పార్మాసిటి భూసేకరణలో పరిహారం అందని రైతులందరికి వెంటనే పరిహారం అందించాలని వారు కోరారు. అలాగే, భూసేకరణలో ఎంతోమంది రైతులు అసైన్డ్ పట్టాలుండి కబ్జాలో ఉన్నప్పటికి వారికి పరిహారం రాలేదని అలాంటి వారిని గుర్తించి వెంటనే పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఫార్మా బాధిత గ్రామాల్లో రైతులకు వెంటనే న్యాయం చేయాలని, లేని పక్షంలో బీఆర్ఎస్‌పార్టీ రైతుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ అధ్యక్షుడు సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ ఛైర్మన్ అంబయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలి.. అవగాహన ర్యాలీలో ఎంఈవో కమలాకర్




సత్యమేవ జయతే – శామీర్‌పేట

షామిర్‌పేట్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని మండల విద్యాధికారి కమలాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాబితా గురువారం శామీర్ పేట్ మండలంలోని తూంకుంట, శామీర్ పేట్, తుర్కపల్లి గ్రామాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిమండల విద్యాధికారి కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించాలన్నారు. ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు.

గ్రామాలలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్‌యూటీఎఫ్ శ్రేణులు ఈ రోజు నుండి పది రోజులపాటు జిల్లాలో ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యావ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయన్నారు.

– సగానికిపైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు..

సంపాదనలో సగానికిపైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని హెచ్చరించారు. మన ఊరు %-% మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని మండల విద్యాధికారి కమలాకర్ వెల్లడించారు. ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందన్నారు. పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు.

పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జై సింహా రెడ్డి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ మాణిక్ రెడ్డి, ప్రచార జాబితాలో జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు సత్యనారాయణ, దేవిజా నాయక్, గొడుగు శ్రీనివాస్, కుమార్, మండల అధ్యక్షులు తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని నైజాం మడమ తిప్పని పాదం హరిశన్న



### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సత్యమేవ జయతే- సంగారెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణంలో మాజీ మంత్రి హరీష్ రావు గారి పాటల సీడీ ఆవిష్కరణ... వచ్చే నెల 03 తేదీన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారి జన్మదినం సందర్భంగా కోహీర్ పిఎసిఎస్ చైర్మన్ స్రవంతీ అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన పాటల సీడీని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు గారు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారు ఆవిష్కరించారు... చింత ప్రభాకర్ గారి కామెంట్స్.. మాట తప్పని నైజాం మడమ తిప్పని వ్యక్తం హరీష్ రావు గారు ... ఏ శాఖ ఇచ్చిన సమర్థవంతంగా తనదైన ముద్ర వేసుకుంటారు ... హరీష్ రావు గారికి కాళేశ్వరం ప్రాజెక్టు పనులు అప్పజెప్పితే శక్తి వంచన లేకుండా ... అప్పటి గవర్నర్ చేత కాళేశ్వర్ రావు అనే పేరు సంపాదించిన ఘనత హరీష్ రావు గారికి దక్కుతుంది ... నాయకులకు గాని, ప్రజలకు గాని ఎలాంటి సమస్య ఉన్న నేను ఉన్న అంటూ భరోసా కల్పించి గుండెకు హత్తుకునే నాయకుడు హరీష్ రావు గారు.... మాణిక్ రావు గారి కామెంట్స్ ... హరీష్ రావు గారు ,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజా గుండెలో నిలిచే నాయకుడు హరీష్ రావు గారు... పిలిస్తే పలికే నాయకుడు హరీష్ రావు గారు ... హరీష్ రావు గారు అంటే కొండంత అండ.. హరీష్ రావు గారి పాటల సీడీ ఆవిష్కరణ లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తాం ... పాటల సీడీ ఆవిష్కరణకు కృషి చేసిన స్రవంతి అరవింద్ రెడ్డి గారికి అభినందలు ... కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ టీఎన్జీవోఎస్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్ , చింత గోపాల్ , మందుల వరలక్ష్మి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు , మాజీ కౌన్సిలర్లు ,జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ ,వెంకటేశం , సంజీవ రెడ్డి నర్సింలు, తదితరులు ఉన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి : జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ: రైతులకు నాణ్యమైన విత్తనాలకు అందుబాటులో ఉంచాలని సూర్యాపేట జడ్పీ డిప్యూటీ సీఈఓ, మునగాల మండల ప్రత్యేక అధికారి శిరీష డీలర్లు, దుకాణదారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రశీదు భద్రపరుచుకోవాలన్నారు.

ప్రక్క రాష్ట్రాల నుండి వచ్చే విత్తనాలను కొనవద్దని, నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీలర్లు విత్తనాల ధర పట్టిని అందరికీ కనిపించేలా ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లో విత్తనాలకు అధిక ధరలకు అమ్మవద్దన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేశ్ దీన్ దయాల్, ఏఓ రాజు, డీలర్లు చలసాని ప్రసాద్‌రావు, రాజేశ్, విజయ్, రఘు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : జడ్పీ సీఈఓ అప్పారావు



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నర్సరీల్లో మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జడ్పీ సీఈఓ అప్పారావు సిబ్బందిని హెచ్చరించారు. గురువారం నేరేడుచర్ల మండల పరిధిలోని సోమారం, బూరుగులతండా, బోడలదిన్న గ్రామ పంచాయతీల్లోని నర్సరీలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీల నిర్వహణపై కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఏపీఓ నాగేందర్, ఏపీఎం శేఖర్, కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.

## నాలాలో విస్తరణ పనులు ప్రారంభించాలి : కార్పొరేటర్ సబిహాబేగం



సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : సున్నం చెరువు ఎగువ నుంచి మైసమ్మ చెరువుకు దిగువకు ప్రవహిస్తున్న నాలా విస్తరణ పనులు ప్రారంభించాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం అధికారులను కోరారు. గురువారం మూసాపేట సర్కిల్ –23 డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణతో కలిసి కార్పొరేటర్ రాజీవ్ గాంధీ నగర్‌లో నాలాను పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముంపు సమస్య తలెత్తకుండా ఉండాలంటే నాలాలో విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, షేక్ రఫీక్, సలీం, అస్లం, మల్లేష్, షఫీ, మహామ్మద్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉండాలి.. వన మహోత్సవంపై అదనపు కలెక్టర్ రాధికాగుప్తా




సత్యమేవ జయతే – మేడ్చల్ మేడ్చల్: వన మహోత్సవాన్ని ఈ ఏడు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంపై గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కమీషనర్లతో సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

వర్షాకాలం ముందుగానే మొదలైనందున ఈ సారి మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవాన్ని మొదలు పెట్టాలని సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. మొక్కలను రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ సంస్థల్లో విరివిగా నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు.పండ్లు, ఔషధ మొక్కలతోపాటు ఈత మొక్కలను తప్పనిసరిగా 10 శాతం నాటేలా చర్యలు చెప్పారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, మొక్కలు నాటిన స్థలాలను జియో ట్యాగింగ్ ద్వారా (టీజీఎఫ్ఎంఐఎస్) వెబ్‌సైట్‌లో ప్రతీరోజు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సాంబశివరావు, జిల్లా అటవీ శాఖాధికారి జానకిరాం, పర్యాటక శాఖాధికారి శ్రీధర్, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, హౌజింగ్ పిడి రమణ మూర్తి, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, అటవీ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం : ఎస్పీ నారాయణ రెడ్డి

సత్యమేవ జయతే - వికారాబాద్
వికారాబాద్ : ఆర్ఎస్ఐ బి.అశోక్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్కు చేసిన సేవలు యువ సిబ్బందికి స్ఫూర్తిదా యకం అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న బి.అశోక్ రెడ్డిని జిల్లా పోలీస్ కార్యలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అశోక్ రెడ్డి పోలీస్ శాఖలో కానిస్టేబుల్గా ప్రస్థానం ప్రారంభించి హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ఎస్ఐగా, ఆర్ఎస్ఐగా పదోన్నతులు పొందారన్నారు.
ఆయన పోలీస్ శాఖకు నిబద్ధతతో విశేష సేవలందించారాని కొనియాడారు. ఎలాంటి రిమార్క్ లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించడం ప్రశంసనీయమని, ఆయన సేవలు యువ సిబ్బందికి స్ఫూర్తి దాయకమని అన్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో సవాలుతో కూడుకున్నదని, కుటుంబ సభ్యుల సహకారం లేనిదే ఇంత సుదీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేయడం సాధ్యం కాదన్నారు. వారి త్యాగాలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ ఒక ముఖ్యమైన ఘట్టమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి,



ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ చేస్తున్న అశోక్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఆయన తన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ఆయనకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఏఓ జోతిర్మయి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: ఖేడ్ ఎస్ఐ విద్యాచరన్









సత్య మేవ జయతే నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఉన్న ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ ఎస్సై చరణ్ రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో ఎరువుల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ దుకాణాలలో మరియు గోదాములలో నారాయణఖేడ్ ఏవో శంకర్ తో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. విత్తనాల అమ్మకాలలో రైతులకు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట వ్యవసాయ అధికారులు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



సత్య మేవ జయతే నారాయణ ఖేడ్ నేటితో 17 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు సంగారెడ్డి జిల్లా సంజీవనరావుపేట గ్రామం 2007-8 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల




ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17 సంవత్సరాల తర్వాత అందరూ కలుసుకోవడంతో చాలా సంతోషంగా పాత జ్ఞాపకాలను చేసుకున్నారు. అలాగే తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఇలా 17 సంవత్సరాల తర్వాత కలుపుకోవడం పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి స్కూల్ టీచర్ రాములు విజయ్ కుమార్, చంద్రకాంత్, విట్టల్ నాయక్, సాయిబాబా, భూమయ్య విద్యార్థులు రవీందర్ రెడ్డి, సాయిలు, విష్ణు, కాంతరెడ్డి, దివ్యభారతి, పద్మ,పూజిత, శైలజ, జీవిత, కవిత తదితరులు ఉన్నారు.

### కొండాపూర్ మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రచారం




సత్యమేవ జయతే కొండాపూర్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపుమేరకు జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ ప్రచారం గురువారం కొండాపూర్ మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ తీశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ ఈ ప్రచారం జనవరి 26న అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్లో భారీ ర్యాలీతో ముగుస్తుందని తెలిపారు. అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను అమిత్ షా ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవుండ్ల ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వానం

## నర్సాపూర్ తాలూకా ఆర్డిఓ మహిపాల్ కు నర్సాపూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ లకుఆహ్వానం

## ఆహ్వానం పలికిన గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్, న్యాయవాది జి. శ్రీనివాస్ గౌడ్





తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ జిల్లా శివంపేట మండల్ గూడూరు గ్రామంలో గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నూతనంగా నిర్మించబడిన శ్రీ గురు పీఠం దత్తాత్రేయ, సాయిబాబా మందిరాలను ప్రతిష్ట మహోత్సవానికి 3 4 5 వ తేదీలలో జరిగే ప్రతిష్ట కార్యక్రమానికి నర్సాపూర్ తాలూకా ఆర్డిఓ మైపాల్ ని,నర్సాపూర్ తహశీల్దార్ లను రావాల్సిందిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను గూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జి.శివకుమార్ గౌడ్, కమిటీ సభ్యులు జి.శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, లోక్ సత్తా నాయకులు మిరియాల చంద్రశేఖర్, లు ఆహ్వానించడం జరిగింది. అనంతరం ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్, గూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది జి.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గూడూరు గ్రామంలో దైవ సంకల్పంతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండే విధంగా గ్రామ శ్రేయస్సు కోసం భారత సంస్కృతి సాంప్రదాయ ప్రకారం ప్రతిష్టాత్మకంగా శ్రీ గురు పీఠం దత్తాత్రేయ సాయిబాబా దేవుళ్ళ గుళ్లను నిర్మించి గ్రామ ప్రజలందరూ కొలుచుకునే విధంగా గొప్ప సంకల్పంతో ఈ గుళ్లను నిర్మించడం జరిగిందని వివిధ గ్రామాల ప్రజలు కన్నుల పండుగగా నిర్వహించే దైవ సంకల్ప కార్యక్రమానికి పుర ప్రముఖులు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరడం జరిగింది.

## ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్ఏర్పాటు





సత్యమేవ జయతే- మహబూబ్ నగర్ బాసర రాజీవ్గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్ను మహబూబ్నగర్లో ఏర్పాటు చేసిన నేపథ్యంలో జిల్లాకు చెందిన శాసనసభ్యులు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు, జి.మధుసూదన్ రెడ్డి గారు, వాకిటి శ్రీహరి గారు, జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు, చిట్టెం పర్ణికా రెడ్డి గారు, తూడి మేఘా రెడ్డి గారు, వీర్లపల్లి శంకర్ గారు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారిని కలిశారు

## అలుగు వర్షిణిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదివే దళిత బాలబాలికలతో పనిచేయించాలని రాష్ట్ర ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్య క్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమెపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, బాల బాలికల సంరక్షణ చట్టాల కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
గురుకుల విద్యార్థుల పట్ల అవమానకరంగా, కుల వివక్షను ప్రోత్సహించేలా అలుగు వర్షిణి మాటలు ఉన్నాయని మండిపడ్డారు. విద్యార్థులతో టాయిలెట్లు కడిగి%శీ%చడం, వంట గదిలో పని చేయడం, గదులను శుభ్రం చేసుకోవాలని చెప్పడమంటే వెట్టి చాకిరితో సమానమని విమర్శించారు. మాజీ ఆర్ఎస్ఎస్ కార్యకర్త అయిన అలుగు వర్షిణి గురుకులాలను మూసివేసి దళిత విద్యార్థులకు విద్య అందకుండా కుట్రపూరితంగా మాట్లాడుతున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యఅందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### పేద పిల్లలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బాగ్అంబర్పేట శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా సాయిబాబా దేవాలయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్న సంస్థాన్ ప్రస్తుతం సామాజిక బాధ్యత కూడా నిర్వహించాలనే ఉద్దేశ్యతో కంప్యూటర్ శిక్షణను కూడా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన, ప్రత్యేక కారణాలతో చదువు కొనసాగించలేని పదో తరగతి పాస్/ఫెయిల్, ఇంటర్ పాస్/ఫెయిల్ అయిన వయోపరిమితి 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల లోపు ఉన్న వారికి ఈ శిక్షణ ఇస్తున్నామని వారు పేర్కొన్నారు. యువతీ, యువకులకు ప్రత్యేకంగా శిక్షణ బ్యాచ్లు ఉంటాయన్నారు. ఆసక్తి గలవారు బాగ్అంబర్పేటలోని శ్రీషిర్డీ సాయిబాబా సంస్థాన్లో గానీ ఫోన్ నెంబర్ 040-27424824, సెల్:8374334546లో సంప్రదించాలని కోరారు.

### ఎల్ వో సి అందజేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్...గారి ఓ ఎస్ డి.. వెంకటేశం...



సత్యమేవ జయతే...వికారాబాద్ జిల్లా..ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వైద్య ఖర్చుల నిమిత్తం వికారాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన మంగలి మహేశ్వర్ కు మంజూరైన రూ. 2.50 లక్షల ఎల్ వో సి ని ఈరోజు అధికార నివాసంలోని కార్యాలయంలో అందించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రసాద్ కుమార్ గారి ఓ ఎస్ డి పి. వెంకటేశం పేద కుటుంబానికి చెందిన తమకు నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి ని మంజూరు చేయించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు..

# టమాట సాగుకు అనువైన రకాలు

సంవత్సరం పొడువునా అన్ని ఋతువుల్లోనూ సాగుచేయవచ్చు. అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం మరియు వడగాల్పుల వల్ల మొక్కల పెరుగుదల తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలు అందుబాటులో లేకపోవటం, చీడపీడల ఉధృతి కూడా అధికంగా ఉండటం వలన రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవటమే కాకుండా పెట్టుబడి వ్యయం అధికమవుతుంది. కావున రైతులు విత్తన ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని సాగుకు అనువైన రకాలు ఎంచుకోవడం వలన మంచి రాబడి మరియు అధిక దిగుబడులను పొందవచ్చును.

**సాగుకు అనువైన రకాలు:**

పూసా రూబీ: ఈ రకం నాటిన 60-65 రోజులకే కోతకు వస్తుంది. పండ్ల పరిమాణం మధ్యస్థంగా వుండి లోతైన గాళ్ళు కలిగివుంటాయి. దీని మొత్తం పంటకాలం 130-135 రోజులు. మరియు ఇది ఎకరాకు 12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా ఎర్లీడ్వార్ఫ్: దీని పంట కాలం 120-130 రోజుల్లో పూర్తవుతుంది. మరియు నాటిన 60 రోజుల లోపే కాపునిస్తుంది. పండ్ల పరిమాణం పూసారూబీ కన్న పెద్దగా వుండి తేలికపాటి ఎరుపు రంగు కల్గి ఉంటుంది. వర్షాకాలం మరియు వేసవిలో ముందుగా నాటుకొనేందుకు అనుకూలం. దిగుబడి ఎకరాకు 12 టన్నులు వరకు వస్తుంది.

పి.కె.యం.-1 : ఈ రకం అన్ని కాలాలలో సాగుచేయడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు చిన్నవిగా ఉండుట వలన ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటవచ్చును. దీని కాలపరిమితి 130-135 రోజులు. ఇది ఎకరాకు 10-12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

మారుతమ్: పండ్లు గుండ్రంగా, మధ్యస్థంగా వుంటాయి. ఇది వేసవి కాలానికి అనుకూలమైన రకం. పంటకాలం 135-140 రోజులు. ఎకరానికి 12-14 టన్నుల దిగుబడినిస్తుంది.

అర్క వికాస్: ఈ రకం వేసవి పంటకు అనుకూలం. పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా చదునుగా ఉంటుంది. ఇది తాజా కాయకూరగా వాడుటకు అనుకూలమైనది. దీని పంటకాలం 105-110 రోజుల వరకు ఉంటుంది. మరియు ఎకరానికి 14.5-16 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క సౌరభ్ : పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా ఉంటుంది. ప్రాసెసింగ్ కు మరియు కాయగూరగా అనుకూలం. దీని పంటకాలం 105-110 రోజులు. ఎకరానికి 14 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా హైబ్రిడ్ 4 బీ ఈ రకం నులిపురుగులను తట్టుకునే శక్తి కలిగి ఎకరాకు 10 నుండి 14 టన్నుల దిగుబడినిస్తుంది.

పూసా సదా బహార్ బీ ఈ రకం 8 డిగ్రీల సెల్సియస్ నుండి 30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న వాతావరణంలో పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. ఎకరానికి 10 నుండి 14 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

అర్క మేఘాలి: ఇది వర్షాధార పంటగా వేయటానికి అనుకూలమైన రకం. మొత్తం పంటకాలం 130 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరానికి 7-8 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క అలోక్: ఈ రకం వడలు తెగులును తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. తాజా కూరగాయగా అనుకూలం. ఎకరానికి 18 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క రక్షక్: ఇది ఆకుముడత వైరస్, ఆకుమాడు తెగులు, మరియు వడల తెగులును తట్టుకునే శక్తి కలిగిన ఉత్తమమైన రకం. పండ్లు లోతైన ఎరుపు రంగు కలిగి మధ్యస్థంగా వుంటాయి. పంటకాలం 140 రోజుల వరకు ఉంటుంది. ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడిని ఇస్తుంది.

వేసవి పంటకు అనుకూలమైన రకాలు : మారుతమ్, పికెయమ్-1, అర్క వికాస్, అర్క సౌరభ్.



సంకర జాతి రకాలు : అర్క రక్షక్, అర్క సామ్రాట్, అర్క వర్ధన్, అర్క విశాల్, అర్క అభేద్, రూపాలి, రష్మి, నవీన్, మీనాక్షి, అవినాష్-2, బిఎస్ఎస్-20, అన్నపూర్ణ, యుఎస్-618, సిరి, లక్ష్మి, యు.ఎస్.-440, అభిలాష్, శుభం, ప్రభవ్. ప్రాసెసింగ్ కి అనుకూలమైన రకాలు: అర్క రక్షక్, అర్క రోషిణి, అర్క రేష్మి, అభినవ్.

తీగరకాలబీ అర్క సౌరబ్, ఆర్క వికాస్, పూసా రూబీ, పూసా ఉపహల్, పంత్ మహల్, పూసా దివ్య ఇవి తీగరకాలు.

పొదరకాలు బీ పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా గ్రౌరావ్, పూసా సాదబాహర్, రత్న రూపాలు, అవినాష్ 2, కో3, హిస్సార్ లలిమ, రజని, రోమా మొదలైనవి పొద రకాలు.

# విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!



పస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్టు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.

**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీరు సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటాలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.

# కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!



కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెద్దులో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్లు ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు.ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్డు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హిట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హిట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టలు చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉండవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హిట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హిట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్లు ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృతులు ఇందులో లభ్యమవుతాయి.

కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృతుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టలు దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కని కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

# పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!

ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రీయ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రీయ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగావ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలు అందిచేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు. బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గు వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్థాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారని పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల ఎక్కువ పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతోంది ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి. బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.



నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్ధతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 -400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 % 5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ు% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 - 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 - 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# క్వినోవా సాగులో మెళకువలు



క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకి ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిధియోనైన్ అనబడే అరుదైన అమైనో ఆమ్లాలు ,విటమిన్లు బి %ు% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్థం కలవు. క్వినోవా వెడల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.

క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికి ,విత్తన పై పొరలో "సాపోనిన్లు " ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తన సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మఆరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %ు% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# స్వయంభువుడు తాడ్ బండ్ వీరాంజనేయుడు

**భాగ్యనగరంలో ఏటా నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. స్వామివారీ సేవలతో మొదలయ్యే ఈ వేడుకలు శోభాయత్రతో ఘనంగా ముగుస్తాయి. ఏటా చైత్ర పౌర్ణమిరోజు హన్ మాన్ (చిన్నజయంతి), వైశాఖ బహుళదశమినాడు (పెద్ద హను మాన్) జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. లక్షలాది దీక్షాపరులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని తరిస్తారు. ముఖ్యంగా పెద్ద హన్ మాన్ జయంతి సందర్భంగా మూడురోజుల పాటు హెూమం యాగాదులు నిర్వహిస్తారు. నేడు పెద్ద హనుమాన్ జయంతి ఈ సందర్బంగా సికింద్రాబాద్ లోని సిక్ విలేజ్ లో ఉండే ప్రముఖ హనుమాన్ టెంపుల్ తాడ్ బండ్ వీరాంజనేయస్వామి దేవాలయం పై ప్రతేక కథనం.**







- తాడ్ బండ్ ప్రాంతంలో నెలకొన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం స్వయంభువుడని ప్రతీతి. మొగలులు, రాజపుత్రులు, కుతుబ్ షాహీలు ఈ దేవాలయం కోసం కొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెబుతుంటారు.
- ఇక్కడ ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే... హనుమాన్ వైవాహిక జీవితానికి సంబంధించిన విశేషాలు శిలాఫలకం పై ఉంటుంది. నవ వ్యాకరణంలో చివరి నాలుగు అంకాలను పూర్తి చేయాలంటే ఖచ్చితంగా గృహస్థుడై ఉండాలని, ఇందుకోసం తన కమార్తె సువర్చలను వివాహం చేసుకోవాలని స్వామివారికి గురువైన సూర్యుడు సూచిస్తాడు. ఇందుకు అంగీకరించిన ఆంజనేయుడు ఆమెను వివాహమాడతాడు. కానీ, ఆపై బ్రహ్మచారిగానే కొనసాగాడు. ఇక సువర్చల స్వామివారి ధ్యానంలోనే తన శేష జీవితాన్ని గడిపేస్తుంది. ఇక్కడ వీరిద్దరి ప్రతిమలు ఇక్కడ మనకు గోచరిస్తాయి.
- గర్భాలయం మొత్తంను గ్రానైట్ రాయితో నిర్మించారు. ముఖమండపం విశాలంగా ఉంటుంది. విమాన గోపురం, మహారాజ గోపురాలతో శోభాయమానంగా ఉంటుంది.
- 40 రోజులపాటు జరిగే మండల దీక్షలు, మండల ప్రదక్షిణాలు, మండల అభిషేకాల కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాదు, పొరుగు ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు. మండల ప్రదక్షిణాలు మరియు పూజల కోసం ప్రత్యేకంగా నలభై రోజులపాటు ఇక్కడే ఉండాలని కోరుకుంటారు.
- భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాకులు పలు సత్రాలను నిర్మించారు. సత్రాలతో పాటు భోజనశాలలు తదితర సౌకర్యాలు ఈ మందిరంలో భక్తుల కోసం ఏర్పాటు చేశారు.
- ఈ ఆలయం రజత, బంగారు జూబ్లీ ఉత్సవాలను కూడా జరుపుకుంది
- ప్రతి మంగళ, శనివారాలలో ఇక్కడ కోలాహలం మాములుగా ఉండదు. వేల సంఖ్యలో స్వామివారి దర్శనార్థం తరలివస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని రకాల వసతులను విస్తృతంగా ఏర్పాటు చేస్తారు.
- వాహన పూజకు ఈ ఆలయం బాగా ఫేమస్.
- తక్కువ సొమ్ముతో పెళ్ళి వేడుకలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు నిర్వహించుకునేందుకు ఓ కళ్యాణ మండపం కూడా ఉంది. కళ్యాణ మండపం అద్దెకు తీసుకున్నవారికి అధిక గదులు కేటాయిస్తారు. (కళ్యాణ మండపం బుకింగ్ కోసం : శ్రీ క్యాస లక్ష్మీ నారాయణ, ట్రస్టీ ఫోన్ నెం: 040 - 656 41 658. గదుల కేటాయింపుల కోసం ఫోన్ నెం. 040 -664 99 966, 98490 18297)

దర్శన వేళలు :
- ప్రతిరోజూ (మంగళ, శనివారాలలో తప్ప) ఉదయం 5. 00 గంటల నుండి 11.30 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 8.30 వరకు.
- మంగళవారం ఉదయం 4.00 గంటల నుండి 12.00 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 9.00 వరకు
- శనివారం ఉదయం 4.00 నుండి 12.30 వరకు

**మంగళ, శనివార అభిషేకాల సమయం :**
- అభిషేకం ఉదయం 4.00గంటలకు
- మిగతా రోజులలో అభిషేకం ఉదయం 5.00 గంటలకు. (అభిషేకం తరువాత సింధూర అలకారం మరియు విశ్వరూప అలంకారం ఉంటాయి)

వాహన పూజ మరియు అర్చన సమయ వేళలు :
- ప్రతిరోజూ (మంగళ, శనివారాలు తప్ప) ఉదయం 8.30 గంటలనుండి 11.00 వరకు తిరిగి సాయంత్రం 4.30 గంటలనుండి 8.00 వరకు- మంగళవారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 8.30 వరకు.- శనివారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 10.00 వరకు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు కోలాహలంగా నిర్వహించే శోభాయాత్ర ఈ తాడ్ బండ్ ఆలయం వద్దే ముగుస్తుంది. దీంతో ఇక్కడ పోలీసులు ప్రత్యేకమైన నిఘాతోపాటు గట్టి భద్రత చర్యలు తీసుకుంటారు.

# శనీశ్వరుడి ప్రత్యేకతలు



హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రుడు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుయున్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం - త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు. మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు. పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కైశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి తైలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దదైన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.



## వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

## హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.

ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది. స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

## ఎడిటోరియల్

# పంటల బీమాతో రైతుకు ధీమా

సాగుకు సకల కోటి కష్టాలు అన్నట్టు పొలం దున్ని విత్తనం విత్తినప్పటి నుండి కోత కోసి అమ్మేవరకు అన్నదాత అనునిత్యం ఏదో ఒక సమస్యను ఎదుర్కోవాల్సి వస్తున్నది. అందులో ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలు గురించి చెప్పాల్సిన అవసరం లేదు. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడి అనేక సార్లు పంటలు నష్టానికి గురై రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ప్రతి సంవత్సరం పునరావృతం అవ్వడం వల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. మన రాష్ట్రంలో గత కొన్ని నెలల వ్యవధిలోనే అకాల వర్షాల కారణంగా లక్షల ఎకరాలలో వరి, మామిడి వంటి చేతికి వచ్చిన పంటలు దెబ్బతిని రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టానికి కారణమయ్యాయి. భారతదేశంలో 61% రైతాంగం నికర సాగు విస్తీర్ణంలో సుమారుగా 55% వర్షాధార పంటలు పండిస్తున్నారు.అందువల్ల వర్షాధార వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆహార భద్రతకు కీలకమైనది. ప్రస్తుతం ఇది మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దాదాపు 40% వాటా కలిగి ఉంది. వర్షాధార పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్ర నష్టం కలుగుతున్నది. ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్యాల నుండి రైతులను రక్షించడం, తదుపరి సీజన్‌కు వారి రుణ అర్హతను నిర్ధారించడం, వ్యవసాయ ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యవస్థలో ప్రమాదం, దుర్బలత్వ సమస్యలను ఎదుర్కోవడానికి బహుళ విధానాలను అవలంబించాలి. అందులో పంట బీమా ప్రధానమైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ బీమాకు తక్కువ డిమాండ్ ఉన్న అంశం. ఎందుకంటే ప్రీమియంలు ప్రతి సంవత్సరం వసూలు చేయబడతాయి. కానీ నష్టపరిహారాలు చాలా అరుదుగా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మాత్రమే చెల్లించబడతాయి అన్నది సాధారణ రైతు భావన.ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు కొన్ని దశాబ్దాలకు పూర్వం నుంచి బీమా పథకాలను అమలు చేస్తున్నాయి. వాటిలో ద్రాక్ష రైతులకు వడగళ్ల బీమా రూపంలో మొదటి పంట బీమా కార్యక్రమం 1820లలో ఫ్రాన్స్, జర్మనీ లాంటి దేశాలలో ప్రారంభించబడ్డాయి. 1883లో అమెరికాలో పొగాకు పంట కోసం ప్రారంభమైంది. అదే విధంగా, అమెరికాలో మొట్టమొదటి బహుళ -ప్రమాద పంట బీమా (ఎంపిసిఐ) 1939లో ఫెడరల్ క్రాప్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రారంభమైంది. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, పంటల పాక్షిక లేదా పూర్తి వైఫల్యానికి దారితీసే వ్యాధులు వంటి వివిధ ప్రమాదాల నుండి వ్యవసాయ సమాజాన్ని బీమా చేయడానికి భారత ప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా అనేక పంట బీమా పథకాలను ప్రవేశపెట్టింది. అందులో 1985లో ప్రారంభించబడిన సమగ్ర పంట బీమా పథకం (సిసిఐఎస్), దేశవ్యాప్తంగా మొట్టమొదటి పథకం. 1999లో సిసిఐఎస్ స్థానంలో జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఎఐఎస్) ప్రవేశపెట్టారు.అదే విధంగా, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల నుండి రైతులకు కలిగే నష్టాలను తగ్గించడం కోసం 2007 నుండి వాతావరణ ఆధారిత పంట భీమా పథకాన్ని (డబ్లుబిసిఐఎస్) ప్రారంభించారు. ఆ తర్వాత సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎంఎన్ఎఐఎస్) తీసుకొచ్చారు. 2013- 14లో ఎంఎన్ఎఐఎస్, డబ్లుబిసిఐఎస్‌లను విలీనంచేసి జాతీయ పంట బీమా కార్యక్రమాన్ని (ఎన్‌సిఐపి), ఎన్ఎఐఎస్ స్థానంలో ప్రవేశపెట్టి 2015- 16 వరకు కొనసాగించారు. 2016లో, ఎన్ఎఐఎస్, ఎన్‌సిఐపిల స్థానంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో కొనసాగుతున్నది.భారతదేశ జాతీయ పంటల బీమా పథకం అయిన ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన పథకం, రైతుల దరఖాస్తుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన %డ% పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత బీమా పథకం (ఆర్‌డబ్లుబిసిఐఎస్) 2016 -17 నుండి 2023 -24 వరకు కలిపి దేశం మొత్తం రైతు దరఖాస్తులు 63.19 కోట్లు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 42.21 కోట్ల హెక్టార్లలో బీమా మొత్తం రూ. 17,29,395 కోట్లు. రాష్ట్రంలో 2022- 23లో మొత్తం రైతు దరఖాస్తులు 36.36 లక్షలు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 37.83 లక్షల హెక్టార్లు, చెల్లించిన బీమా మొత్తం రూ. 25,529.70 కోట్లు. వ్యవసాయ పంటల బీమా పథకాల పనితీరు మీద భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక-2017 ప్రకారం మన దేశంలో అమలవుతున్న పంట బీమా పథకాల అమలులో అనేక సమస్యలను ఎదురవుతున్నాయి. అందులో ప్రధానంగా పంటల దిగుబడిపై పంట కోత డేటా, పంట బీమా పథకాల మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫైడ్ ప్రాంతాలలోని అన్ని నోటిఫైడ్ పంటలకు పంట దిగుబడిని అంచనా వేయడానికి అవసరమైన సంఖ్యలో పంట కోత ప్రయోగాలను (సిసిఇ) ప్లాన్ చేసి నిర్వహించాలి.అయితే అవసరమైన దానికంటే తక్కువ పంట కోత ప్రయోగాలను (సిసిఇ) నిర్వచించబడుతున్నాయి. అదే విధంగా, ఒకే భూమిపై బహుళ రుణాలు పొందడం, రైతులు పంటల బీమా ప్రీమియం అధికంగా వున్నాయని భావిస్తున్నారు. క్లెయిమ్ పరిష్కారంలో జాప్యం వంటి అనేక సవాళ్లుగా కొనసాగుతున్నాయి. అంతేకాకుండా, పథకం బీమా చేయబడిన ప్రాంతం విత్తిన విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఉత్పత్తి, పంట నష్టం, వాతావరణ సమాచారం, పంట ప్రమాద దుర్బలత్వ సూచిక, వాతావరణ ఆధారిత పంట బీమా నమూనాలను అనుసంధానించడం వల్ల అర్హులైన వారందరికీ సరైన సమయంలో పంట బీమాను అందించవచ్చు. అందుకుగాను ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనం, రిమోట్ సెన్సింగ్ వంటి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సకాలంలో, పారదర్శకంగా నష్టం అంచనా వేయడంతోపాటు ఆమోదయోగ్యమైన క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కారం కోసం వైఇఎస్‌టిఇసిహెచ్ (టెక్నాలజీ ఆధారిత దిగుబడి అంచనా వ్యవస్థ) 2023 నుండి ప్రవేశపెట్టబడింది.

# నేతల మాటలు.. రగిలిన మంటలు



%బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్‌ఎలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధంగా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది.విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు.

కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాడని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్‌లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది.మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళ్లు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్‌ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది.దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి, అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, వీరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది.జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్‌లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయకపోయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

# ముందస్తు రుతుపవనాలు మేలేనా?



నైరుతి పవనాలు వేగంగా ప్రవేశించడం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువగానే వర్షపాతం ఉంటుందని, వ్యవసాయ రంగానికి అధిక ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నారు. అయితే వ్యవసాయ దిగుబడులు ఒక్క రుతుపవనాలపైనే కాకుండా అనేక అంశాలపై ఆధారపడి ఉంటున్నాయి. వాతావరణ పోకడలో మార్పులు సుదీర్ఘకాల సవాళ్లకు దారితీయవచ్చు. అయితే ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నెలవారీ బులెటిన్‌లో వెలువడిన పరిశోధన నివేదిక వాతావరణ క్రమ రాహిత్యాలు సాధారణ స్థాయిల నుంచి వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో ఎలా విచలనం కలిగిస్తాయో వెల్లడించింది. వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా కూరగాయల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగే అవకాశం ఉంటుందని నివేదిక అంచనా వేసింది. 2014 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు లభించిన డేటా ఉపయోగించి ఆహార ధరల్లో నిలకడ ఉండదని, ముఖ్యంగా ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ఫలితంగా సరఫరా అస్తవ్యస్తంతో కూరగాయల ధరలు బాగా పెరిగిపోతాయని పేర్కొంది. వర్షపాతం మార్పుల కన్నా ఉష్ణోగ్రతల మార్పులే తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

వాస్తవ అంచనా ప్రకారం ఒక యూనిట్ ఉష్ణోగ్రత పెరిగితే వెజిటబుల్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) 1.3% వంతున నెలనెలా పెరిగిపోతుంది. అలాగే వర్షపాతంలో ఒక యూనిట్ పెరిగితే సిపిఐ 1.24 శాతం పెరిగిపోతుంది. 2022 నుంచి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఉష్ణోగ్రత విఘాతాలు పంటలు పెరిగే కీలక సమయాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు అంతగా నిల్వ ఉండని ఆహార పంటలపై వ్యతిరేక ప్రభావాన్ని చూపించాయని ఈ ఏడాది ఎకనామిక్ సర్వే కూడా స్పష్టం చేసింది. తృణధాన్యాలు, పప్పుధాన్యాలకు భిన్నంగా కూరగాయల దిగుబడుల కాలం తక్కువగా ఉంటుంది.అకస్మాత్తుగా వాతావరణంలో తేడాలు కనిపిస్తే అత్యంత దుర్బల పరిస్థితిని ఎదుర్కొంటాయి. వడగాడ్పులు పెరిగితే అత్యధిక ఉష్ణోగ్రతలతో పంటలకు నీటి ఒత్తిడి పెరిగి దిగుబడులు తగ్గుతాయి. ఈలోగా అకాల వర్షాలు, వరదలు, కోతకు వచ్చే పంటలకు విపరీత నష్టాన్ని కలిగిస్తాయి. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు ఎదురై పంటలకు విపరీత నష్టాలు సంభవిస్తుంటాయి. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు సంబంధించి ఆహార ఉప పంటలలో కూరగాయల అధిక ధరలు తక్షణం ద్రవ్యోల్బణం అధికస్థాయిలో పెరిగిపోడానికి దారితీస్తుంది. ఉదాహరణకు ఎల్‌నినో సంవత్సరంగా గుర్తింపబడిన 202324 లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై అస్థిర వర్షపాతం సంభవించింది. దాంతో దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయాల దిగుబడి బాగా తగ్గిపోయింది.అత్యంత అవసరాలైన టొమాటో, ఉల్లి, వెల్లుల్లి ధరల్లో అధిక ద్రవ్యోల్బణం కనిపించింది. పండ్ల దిగుబడి బాగా ఉన్నా తోటల ఉత్పత్తులపై ఈ ప్రభావం పడింది. ప్రపంచం మొత్తంమీద కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో భారత్ రెండోస్థానం వహిస్తోంది. గత కొన్నేళ్లుగా ఉద్యానవనాలు, తోటల దిగుబడులు నిదానంగా పెరుగుతున్నాయి. అయితే వాతావరణ మార్పులతో అకస్మాత్తుగా ఉత్పత్తి దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. ఇది చివరకు వినియోగదారులను ఆశాభంగం కలిగించడమే కాక, ముఖ్యంగా చిన్నతరహా, సామాన్య రైతుల ఆదాయం కూడా తగ్గిపోతోంది. అసమాన ప్రకృతి స్వభావం వల్లనే ధరల్లో నిలకడ లేకుండా పోతోంది. పరిస్థితులు సాధారణమైనా ధరలు తగ్గడం లేదు. విచ్ఛిన్నమైన సరఫరా గొలుసులు, పంట తర్వాత అధిక నష్టాలు, కోల్డ్ స్టోరేజి సామర్థ్యం తగినంతగా లేకపోవడం ఈ దుర్బలత్వానికి కారణమని చెప్పవచ్చు. అందువల్ల ఈ సమస్యల పరిష్కారానికి అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే పంట రకాలను స్వీకరించవలసి ఉంది. అలాగే అత్యధిక వేడిని, కరువును తట్టుకునే కూరగాయల రకాలను విస్తరింప చేయాలి. ఈ మేరకు అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ సహకారం తీసుకోవాలి. తెగుళ్లను తట్టుకునే, వాతావరణ మార్పులను ఎదుర్కొని నిలబడగలిగే అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలపై జాతీయ మిషన్ పరిశోధనలు సాగిస్తోంది. దీనివల్ల ఆహార భద్రత లభిస్తుంది.ఈ జాతీయ మిషన్ కోసం 202526 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని అత్యధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులు స్వీకరించడం ఎంతో అవసరం. దీంతోపాటు మార్కెట్ అనుసంధానం, రవాణా, నిల్వకు తగిన గిడ్డంగులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ఇవన్నీ విస్తృతం చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో సేద్యంలో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ వంటి దేశాలు అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నాయి.ఈ దేశాలు అనుసరిస్తున్న గ్రీన్‌హౌస్ కూరగాయల సాగును అమలు చేస్తున్నాయి. ఇటువంటి అత్యంత ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. గ్రీన్‌హౌస్ అనేది పండ్లు, కూరగాయలకు రక్షణ కల్పించే గాజు లేదా ప్లాస్టిక్‌తో కూడిన అపారదర్శక బాహ్యకవచం. ఇది మొక్కల పెరుగుదలకు దోహదం చేసే, పర్యావరణ ప్రమాదాలనైనా నియంత్రిం చే రక్షిత ప్రదేశం. క్రిమికీటకాల నుండి, తెగుళ్ల నుండి ఈ గ్రీన్ హౌస్ పద్ధతిలో రక్షణ లభిస్తుంది. అలాగే భారీ వర్షాల నుండి, పెనుగాలుల నుండి కవచంలా గ్రీన్‌హౌస్ సీలింగ్ కాపాడుతుంది. ఇటువంటి ఆధునిక విధానాల వల్ల వాతావరణ ప్రతికూలతలు తేలికవుతాయి. ఏడాది పొడుగునా నికరమైన దిగుబడులు వస్తాయి.

## ఫైనల్లో ఆర్‌సీబీ.. క్వాలిఫయర్-1లో

# పంజాబ్‌పై ఘన విజయం
















ఫైనల్లో ఆర్‌సీబీ.. క్వాలిఫయర్-1లో పంజాబ్‌పై ఘన విజయం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ).. అదరగొట్టింది. తమ చిరకాల కలను సాకారం చేసుకునేందుకు మరో అడుగు ముందుకేసింది. లీగ్ దశ జోరును కీలకమైన ప్లేఆఫ్స్‌లోనూ కొనసాగిస్తూ క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించింది. వార్ వన్‌సైడ్ అన్నట్లు ఏకపక్షంగా సాగిన పోరులో ఆర్‌సీబీ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ఘన విజయంతో ఫైనల్లోకి దూసుకెళ్లింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ).. అదరగొట్టింది. తమ చిరకాల కలను సాకారం చేసుకునేందుకు మరో అడుగు ముందుకేసింది. లీగ్ దశ జోరును కీలకమైన ప్లేఆఫ్స్‌లోనూ కొనసాగిస్తూ క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించింది. వార్ వన్‌సైడ్ అన్నట్లు ఏకపక్షంగా సాగిన పోరులో ఆర్‌సీబీ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ఘన విజయంతో ఫైనల్లోకి దూసుకెళ్లింది. సుయాశ్‌శర్మ స్పిన్ తంత్రానికి తోడు హాజిల్‌వుడ్ నిఖార్సైన పేస్‌తో పంజాబ్ పేకమేడను తలపిస్తూ 101 పరుగులకే కూప్పకూలింది. సొంత ఇలాఖాలో సత్తాచాటుదామనుకున్న పంజాబ్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. స్వల్ప లక్ష్యఛేదనలో ఫిల్ సాల్ట్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో 10 ఓవర్లలోనే ఘన విజయాన్ని ముద్దాడింది. ఈ క్రమంలో తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించి 'ఈ సాలా కప్ నమదే' స్వప్నానికి సమీపంలో నిలిచింది.

ముల్లాన్‌పూర్: ఆర్‌సీబీ%ఔ%ఐపీఎల్‌లో ఒక ఎమోషన్! ఈ సాలా కప్ నమదే అంటూ ప్రతీ సీజన్‌లో అభిమానుల భారీ అంచనాలు మోసే ఆర్‌సీబీ ఈసారి ఆ దిశగా ఒక్కో అడుగు ముందుకేస్తున్నది. లీగ్ దశలో ప్రత్యర్థులను పడగొడుతూ టాప్-2లో నిలిచిన ఆర్‌సీబీ అదే దూకుడుతో పంజాబ్ కింగ్స్‌ను చెడుగుడు ఆడుకుంది. గురువారం జరిగిన లో స్కోరింగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో(10 ఓవర్లు మిగిలుండగానే) పంజాబ్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది. 2016 తర్వాత తొలిసారి తుదిపోరులో నిలిచిన ఆర్‌సీబీ..క్వాలిఫయర్-2 విజేతతో ఫైనల్లో తలపడుతుంది. తొలుత సుయాశ్ శర్మ (3/17), హాజిల్‌వుడ్ (3/21) ధాటికి పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు కుప్పకూలింది. ఆర్‌సీబీ బౌలింగ్ విజృంభణకు స్టొయినిస్(26) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. యశ్ దయాల్ (2/26) రెండు వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బెంగళూరు 10 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్(27 బంతుల్లో 56 నాటౌట్, 6ఫోర్లు, 3సిక్సులు) మెరుపు అర్ధసెంచరీతో జట్టు విజయంలో కీలకమయ్యాడు. కోహ్లీ(12), మయాంక్ అగర్వాల్(19), కెప్టెన్ రజత్ పాటిదార్(15 నాటౌట్) తలో చేయి వేశారు. తన స్పిన్ తంత్రంతో పంజాబ్ నడ్డివిరిచిన సుయాశ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.సుయాశ్ స్పిన్ ధమాకా : టాస్ గెలిచిన ఆర్‌సీబీ..పంజాబ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. పిచ్ పరిస్థితులను సరిగ్గా అంచనా వేయని పంజాబ్ ఆదిలోనే మూల్యం చెల్లించుకుంది. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌మీదున్న ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(7) వికెట్‌తో పంజాబ్ పతనానికి నాంది పడింది. యశ్ దయాల్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో కవర్స్‌లో షాట్ ఆడబోయిన ఆర్య..కృనాల్ పాండ్యా క్యాచ్‌తో తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఇక్కణ్నుంచి పంజాబ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. భువనేశ్వర్ మూడో ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లతో దూకుడు మీద కనిపించిన ప్రభ్‌సిమ్రన్(18) అదే ఓవర్‌లో కీపర్ జితేశ్ క్యాచ్‌తో ఔటయ్యాడు. దీంతో పంజాబ్ 27 పరుగులకే ఓపెనర్లను కోల్పోయింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(2)ను హాజిల్‌వుడ్ ఔట్ చేయడంతో పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆదుకుంటాడనుకున్న ఇంగ్లిస్(4) కూడా ఔట్ కావడంతో పవర్‌ప్లే ముగిసే సరికి పంజాబ్ 48 పరుగులకే 4 వికెట్లు చేజార్చుకుంది. స్టొయినిస్ ఒక్కడే భారీ షాట్లు ఆడుతూ జోరు కనబర్చగా, మిగతా బ్యాటర్లు పెవిలియన్ వెళ్లేందుకు పోటీపడ్డారు. బౌలింగ్ మార్పుగా వచ్చిన స్పిన్నర్ సుయాశ్ ఒకే ఓవర్లో శశాంక్‌సింగ్(3), ముషీర్‌ఖాన్(0)ను ఔట్ చేసి పంజాబ్‌ను ఘోరంగా దెబ్బకొట్టాడు. ఓ ఎండ్‌లో స్టొయినిస్‌కు సహకరించే వారు కరువయ్యారు. అయితే సుయాశ్ బంతిని సరిగ్గా అర్థం చేసుకోని స్టొయినిస్ ఔట్ కావడంతో పంజాబ్ ఇన్నింగ్స్‌కు ఫుల్‌స్టాప్ పడింది.సాల్ట్ మెరుపుల్ : స్వల్ప లక్ష్యఛేదనలో ఆర్‌సీబీ అదరగొట్టింది. మంచి ఫామ్‌మీదున్న సాల్ట్..బౌలర్ ఎవరన్నది లెక్కచేయకుండా బ్యాటు ఝులిపించాడు. జెమీసన్ బౌలింగ్‌లో కోహ్లీ ఔటైనా సాల్ట్ తన జోరు తగ్గించలేదు. ఈ క్రమంలో బౌండరీలతో చెలరేగిన సాల్ట్ 23 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఐపీఎల్‌లో సాల్ట్‌కు ఇది వేగవంతమైన అర్ధసెంచరీ. మయాంక్(19) ఉన్నంతసేపు సాల్ట్‌కు సహకరించాడు. మయాంక్ ఔట్ తర్వాత వచ్చిన పాటిదార్..ముషీర్ బౌలింగ్‌లో సిక్స్‌తో గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశాడు.

సంక్షిప్త స్కోర్లు

పంజాబ్: 14.1 ఓవర్లలో 101 ఆలౌట్(స్టొయినిస్ 26, ప్రభ్‌సిమ్రన్ 18, సుయాశ్ 3/17, హాజిల్‌వుడ్ 3/21),బెంగళూరు: 10 ఓవర్లలో 106/2(సాల్ట్ 56 నాటౌట్, మయాంక్ 19, జెమీసన్ 1/27, ముషీర్ 1/27)

# బత్తిన సోదరుల చేప ప్రసాదానికి 185 ఏళ్ల చరిత్ర



ప్రతి ఏటా బత్తిన సోదరుల చేప ప్రసాదానికి భక్తులు అత్యధికంగా తరలివస్తారు. 185 సంవత్సరాల క్రితం బత్తిన సోదరుల కుటుంబం చేప ప్రసాదం పంపిణీ మొదలుపెట్టారు. ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు బత్తిన సోదరుల చేప ప్రసాదం బాగా పనిచేస్తుందనేది అందరికీ ఉన్న విశ్వాసం. మొదట్లో ఈ చేప ప్రసాదాన్ని చేప ముందుగా పిలిచేవారుకొంతమంది చేప మందు పంపిణీ విషయంపై చర్చ మొదలుపెట్టి డాక్టర్ నిర్ధారించకుండా బత్తిన సోదరుల ప్రసాదాన్ని చేపమందుగా ఎలా పిలుస్తారని మెడికల్ లా కి ఇది వ్యతిరేకమని వాధించటంతో బత్తిన సోదరుడు చేప మందును చేప ప్రసాదంగా పిలవడం మొదలుపెట్టారు. దీనికోసం హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ప్రతి ఏటా భారీ ఏర్పాట్లు చేయటం జరుగుతుంది. చేప ప్రసాదానికి లక్షల్లో తరలిరావడంతో ప్రభుత్వం తరఫునుంచి భారీ ఏర్పాట్లు జరుగుతుంటాయ. ఈ ఏడాది జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఉంటుందని దీనికోసం ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుంచి 1.5 లక్షల చేప పిల్లలను బత్తిన సోదరులకు ప్రసాద కార్యక్రమానికి ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రభుత్వం తెలిపింది. భక్తులకు ప్రత్యేక భారీకేట్లు, మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఇవ్వాలని సూచించారు. దీంతోపాటు ఈ చేప ప్రసాదానికి వీఐపీల తాకిడి కూడా ఎక్కువగానే ఉంటుంది. దేశం నలుమూలల నుంచి వీఐపీలు ఈ ప్రసాదం కోసం వస్తుంటారు. అయితే సామాన్య భక్తులకు ఎక్కువ అవకాశం కల్పించాలని ఈసారి విఐపి పాసులను చాలా లిమిట్ గా ఇవ్వనున్నారు. ఇక వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్నారు కాబట్టి వారికి సరిపడా తాగునీటి సౌకర్యాలు, టాయిలెట్స్, స్వచ్ఛంద సంస్థల నుంచి ఉచిత భోజన ఏర్పాట్లు సౌకర్యాలు ఉంటాయి కాబట్టి వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచన చేశారు హైదరాబాద్ ఇన్చార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్. ఎక్సిబిషన్ గ్రౌండ్స్ చుట్టూ 10 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. వేల వాహనాలు వస్తున్నట్లు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వెహికల్ బ్రేక్ డౌన్ అయినప్పుడు తరలించేందుకు క్రేన్ వాహనాలను కూడా సిద్ధం చేశారు లక్షల మంది వస్తారు కాబట్టి జనాలకు ఈజీగా అర్థమయ్యే విధంగా సైన్ బోర్డు లు ఏర్పాటు చేయాలని సూచించారు. మొబైల్ టాయిలెట్స్ సానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇక చేప పిల్లల పర్యవేక్షణకు వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార పర్యవేక్షణ ఉంటుందని అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి సూచించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ చుట్టూ దూద్ బౌలి, నాంపల్లిలో కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ కి సూచన చేయటం జరిగింది. ఇక ఆర్టీసీ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ,దాంతోపాటు మెట్రో స్టేషన్, ఎంఎంటీఎస్ నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కి చేరుకునేలా ప్రత్యేకమైన రవాణా ఏర్పాటు భక్తుల కోసం చేయడం జరుగుతుంది. ఇక వాలంటీర్లకి సిపిఆర్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని హైదరాబాద్ ఇన్చార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రసాదం కోసం టోకెన్లకు అదనంగా కౌంటర్లు కూడా ఏర్పాటు చేయబోతున్నారు.

# నక్కతోక తొక్కిన డ్రాగన్ కంట్రీ.. బయటపడ్డ వెయ్యి టన్నుల బంగారం కొండ..



చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. %చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద గోల్డ్ సరఫరాదారుగా ఉన్న చైనాకు మరో జాక్‌పాట్ తగిలినట్లైంది. భూమి లోపల 2 కిలోమీటర్ల లోతులో దీన్ని గుర్తించారు. డ్రిల్‌చేసిన అనేక రాళ్లను పరిశీలిస్తే బంగారం ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. ఒకే చోట 1000 టన్నులు ఉందని చెబుతున్నారు. పైగా.. ఈ బంగారం ప్యూర్ క్వాలిటీతో ఉంది అంటున్నారు. ఇందులో నిజం ఉండోచ్చు. ఎందుకంటే.. బంగారం మిగతా లోహాలతో కలవదు. విడిగానే ఉంటుంది. అది దాని ప్రత్యేక లక్షణం. అందువల్ల భూమిలో బంగారం దొరికితే, అది ప్యూర్ గానే ఉంటుంది. ఈ బంగారం విలువ రూ.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు అతిపెద్ద బంగారు గని రికార్డు సౌత్‌ఆఫ్రికాలోని 'సౌత్ డీప్ మైన్' పేరు మీద ఉంది. ఈ గనిలో 930 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. చైనాలో గుర్తించిన మైన్‌ఈ రికార్డును బద్దలుగొట్టింది. ఓ అంచనా ప్రకారం.. 3 కిలోమీటర్ల పరిధిలో ఈ బంగారం ఉందట. ఏ దేశానికైనా బంగారం అతిపెద్ద శక్తిగా పరిగణిస్తారు. ఒక దేశం ఎంత బంగారం కలిగి ఉంటే అంత శక్తివంతంగా ఉంటుంది. ఇప్పటికే చైనా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే.. ప్రపంచం గోల్డ్ మార్కెట్ డ్రాగన్ కంట్రీ శాసించడం ఖాయమని మార్కెట్ నిపుణుల అంచనా. ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. చైనాలో కనిపించిన ఈ బంగారాన్ని ఎప్పటి లోగా వెలికి తీస్తారో చెప్పలేదు. అయితే.. ఇది అంత ఈజీగా అయ్యే పని మాత్రం కాదు. 2 కిలోమీటర్ల లోతు నుంచి బంగారాన్ని పైకి తేవాలంటే.. సంవత్సరాలు పడుగుతోంది. పైగా భారీ ఖర్చు అవుతోంది.

# వరల్డ్ హిందూ జనాభాలో భారత్ సెకండ్.. ఫస్ట్ ప్లేస్ ఏ దేశానిది?

ప్రపంచవ్యాప్తంగా హిందూ మతం దాదాపు 1.2 బిలియన్ల మంది అనుచరులను కలిగి ఉంది (ప్రపంచ జనాభాలో 15%). హిందూ మతం ప్రపంచంలో మూడవ అతిపెద్ద మతం. మరి హిందూ మతం ఆచరిస్తున్న దేశాల్లో టాప్ 2లో ఇండియా ఉంది. మరి టాప్ 2 ఈ దేశం కైవసం చేసుకుంది.? టాప్ 5 హిందూ దేశాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం. %హిందూ జనాభాలో టాప్ 5లో ఉన్న దేశం 'గయానా'. ఈ జనాభాలో 24.9% మంది ప్రజలు హిందూ మతాన్ని ఆచరిస్తున్నారు. ఇక్కడ మొత్తం జనాభా 769,095 కాగా అందులో 190,966 మంచి హిందూ మతాన్ని ఆచరిస్తున్నారు. పశ్చిమ అర్ధగోళంలో అత్యధిక శాతం హిందూ నివాసితులు ఉన్న దేశంగా గయానా నిలిచింది.

హిందూ జనాభాలో టాప్ 5లో ఉన్న దేశం 'గయానా'. ఈ జనాభాలో 24.9% మంది ప్రజలు హిందూ మతాన్ని ఆచరిస్తున్నారు. ఇక్కడ మొత్తం జనాభా 769,095 కాగా అందులో 190,966 మంచి హిందూ మతాన్ని ఆచరిస్తున్నారు. పశ్చిమ అర్ధగోళంలో అత్యధిక శాతం హిందూ నివాసితులు ఉన్న దేశంగా గయానా నిలిచింది.

'ఫిజీ'లో హిందూ మతం రెండవ అతిపెద్ద మతం, మరియు ప్రధానంగా ఇండో-ఫిజియన్లలో అనుచరులు ఉన్నారు. వీరు బ్రిటిష్ వారు వలసరాజ్యాల చెరకు తోటల కోసం చౌక కార్మికులుగా ఫిజీకి తీసుకువచ్చిన ఒప్పంద కార్మికుల వారసులు. ఇక్కడ 935,974 మంది జనాభా ఉండగా ఇందులో 261,136 అంటే 27.9% ప్రజలు హిందీ మతాన్ని నమ్ముతున్నారు. ఇది టాప్ 5లో హిందూ దేశాల్లో 4వ స్థానంలో ఉంది.

'ఫిజీ'లో హిందూ మతం రెండవ అతిపెద్ద మతం, మరియు ప్రధానంగా ఇండో-ఫిజియన్లలో అనుచరులు ఉన్నారు. వీరు బ్రిటిష్ వారు వలసరాజ్యాల చెరకు తోటల



కోసం చౌక కార్మికులుగా ఫిజీకి తీసుకువచ్చిన ఒప్పంద కార్మికుల వారసులు. ఇక్కడ 935,974 మంది జనాభా ఉండగా ఇందులో 261,136 అంటే 27.9% ప్రజలు హిందీ మతాన్ని నమ్ముతున్నారు. ఇది టాప్ 5లో హిందూ దేశాల్లో 4వ స్థానంలో ఉంది.

'మారిషస్' 1,261,000 జనాభాలో 47.9% అంటే 650,000 మంది హిందువులు ఉన్నారు. ఫ్రెంచ్ మారిషస్‌కు భారతీయులను ఒప్పంద కార్మికులుగా తీసుకువచ్చినప్పుడు బ్రిటిష్ మారిషస్ తోటలో పొలాల్లో పని చేయడానికి చాలా ఎక్కువ సంఖ్యలో హిందూ మహాసముద్రంలోని పొరుగు దీవుల నుంచి హిందువులకు తీసుకొని రావటంతో హిందూ మతం మారిషస్‌కు వచ్చింది. ఈ జాబితాలో దీనిది థర్డ్ ప్లేస్.

'మారిషస్' 1,261,000 జనాభాలో 47.9% అంటే 650,000 మంది హిందువులు ఉన్నారు. ఫ్రెంచ్ మారిషస్‌కు భారతీయులను ఒప్పంద కార్మికులుగా తీసుకువచ్చినప్పుడు బ్రిటిష్ మారిషస్ తోటలో పొలాల్లో పని చేయడానికి చాలా ఎక్కువ సంఖ్యలో హిందూ మహాసముద్రంలోని పొరుగు దీవుల నుంచి హిందువులకు తీసుకొని రావటంతో హిందూ మతం మారిషస్‌కు వచ్చింది. ఈ జాబితాలో దీనిది థర్డ్ ప్లేస్.

అత్యధిక హిందువులు ఉన్న టాప్ 5 దేశాల్లో రెండో స్థానంలో నిచ్చింది 'భారతదేశం'. ఇక్కడ ఇది అతిపెద్ద మతంగా ఉంది. భారత్ హిందూ మతానికి పుట్టినిల్లు అయినప్పటికీ ఇది సెక్యులర్ కంట్రీ. ఇక్కడ జనాభాలో 79.8% అంటే 1,053,000,000 మంది హిందువులే ఉన్నారు. ఈ దేశం మొత్తం జనాభా 1,320,000,000 మంది. అత్యధిక హిందువులు ఉన్న టాప్ 5 దేశాల్లో రెండో స్థానంలో నిచ్చింది 'భారతదేశం'. ఇక్కడ ఇది అతిపెద్ద మతంగా ఉంది. భారత్ హిందూ మతానికి పుట్టినిల్లు అయినప్పటికీ ఇది సెక్యులర్ కంట్రీ. ఇక్కడ జనాభాలో 79.8% అంటే 1,053,000,000 మంది హిందువులే ఉన్నారు. ఈ దేశం మొత్తం జనాభా 1,320,000,000 మంది. ఇదిలా ఉంటె టాప్ 1లో హిందూ దేశం ఏంటనేగా మీ సందహం. ఈ దేశంలో 81.19% మంది హిందూ మతాన్ని నమ్ముతున్నారు. అది మరేదో కాదు.. మన పొరుగు దేశం 'నేపాల్'. రాచరికం రద్దు తర్వాత, ప్రజాస్వామ్యం ద్వారా ఆ దేశం తనను తాను లౌకిక దేశంగా ప్రకటించుకుంది.